www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 14 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 227 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

"ఆకాశంలో గాలిపటాలు ఎగురుతున్నట్లే, ఈ సంక్రాంతికి మీ కలలు, ఆకాంక్షలు కొత్త శిఖరాలను చేరుకోవాలని మనసారా కోరుకుంటూ..!"
మిత్రులకు, పాఠకులకు,
శ్రేయోభిలాషులకు, మీ కుటుంబ సభ్యులకు




వెలుతురు
- యజమాన్యం

గమనిక:
సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు పత్రికకు సెలవు.

## కూసుమంచి లో మంత్రి పొంగులేటి
# భోగి సంబరాలు

**- అనంతరం ఇందిరమ్మ మోడల్ ఇల్లు ను ప్రారంభించిన మంత్రి**



( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు. హైదరాబాద్ బ్యూరో. జనవరి13:
ఖమ్మం జిల్లా కూసుమంచిలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం జరిగిన భోగి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, కుటుంబ సభ్యులు

2 లో..

# పెట్టుబడులకు తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది

**- సీఎం రేవంత్**

- **ఈనెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్ పర్యటన**
- **రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పలువురు అధికారులు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 13:** పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైనవాతావరణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం



2 లో..



# కూసుమంచి లో మంత్రి పొంగులేటి భోగి సంబరాలు

పాల్గొన్నారు,ఈ సందర్భంగా భోగి పండుగ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు.హరిదాసు కీర్తనలు.లబండా సంప్రదాయ నృత్యం.డప్పు చప్పులతో మంత్రి శ్రీనివాసరెడ్డి కుటుంబం సభ్యులకు స్వాగతం పలికిన నాయకులు, కళాకారులు ఈ వేడుకలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో పాటు భారీగా హాజరైన పాలేరు, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు కాగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ సకల శుభాలు కలగచేయాలని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు, అలాగే సోమవారం భోగి పండుగ నాడు కుసుమంచిలో నమూన ఇందిరమ్మ ఇళ్ల ను



ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తామని మంత్రి శ్రీనివాస రెడ్డి చెప్పారు.కులం, మతం చూసి సంక్షేమ పథకం ఇవ్వమని నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందిస్తామని తెలిపారు, అలాగే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో అత్యధిక ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే నాలుగు ఏళ్ళల్లో 20 లక్షల ఇళ్లును నిర్మించి పేదలకు పంచాలని లక్ష్యమగా పెట్టుకొనడం జరిగిందని మంత్రీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు,ఇందిరమ్మ రాజ్యంలో పేదల సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు, ఈ నెలలో రాష్ట్రంలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లో అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల మంజూరు చేస్తామని, అలాగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాగ్య స్వాములు కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



# పెట్టుబడులకు తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని సీఎం అన్నారు. సోమవారం నాడు జూబ్లీహిల్స్ లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతి ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. గత ఏడాది ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీ లు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.. అవి ఏయే దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారిగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడుల కు ముందుకు వచ్చాయి. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉందని తెలిపారు. కంపెనీల వారిగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు తో సీఎం చర్చించారు.ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు ముఖ్యమంత్రి దావోస్ లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటన లో ఉంటారు. సింగపూర్ లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలతో పాటు ఇతర పెట్టుబడులకు సంబంధించి సంప్రదింపులు జరుపుతారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు.ఈ ఆరు రోజుల పర్యటనకు సంబంధించిన షెడ్యూలుతో పాటు, అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు.

## తెలంగాణ పసుపు బోర్డు ఏర్పాటు

- **చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియామకం**



**న్యూఢిల్లీ,జనవరి13( వెలుతురు):**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా శుభవార్త అందించింది. నిజామాబాద్ కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, పల్లె గంగారెడ్డిని పసుపు బోర్డు ఛైర్మన్‌గా నియమించినట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంపి బండి సంజయ్ ప్రయత్నం ఫలించి బోర్డు ఏర్పాటు జరిగింది. గతంలో స్పెసెస్ బోర్డు ఏర్పాటు చేయగా, ప్రత్యేకించి పసుపుబోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వచ్చింది. ఈ నిర్ణయంతో తెలంగాణలో పసుపు రైతుల క్రయ, విక్రయాలు, ప్రాసెసింగ్‌కు మరింత ప్రోత్సాహం లభించనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమం తెలంగాణకు మరో ప్రాముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల, వ్యవసాయ శాఖల అధికారులు, పశ్చిమ రాష్ట్రాల ఇతర వ్యవసాయ సంబంధిత నాయకులు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిసింది. ప్రారంభోత్సవం సందర్భంగా పసుపు రైతులకు సంబంధించి వ్యూహాలు, నూతన ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, సహాయ కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉంది. రైతులకు పసుపు విక్రయాలు, మార్కెట్‌కు ఉన్న అవరోధాలు, రుణాల వంటి అంశాలపై పలు ముఖ్యమైన చర్చలు జరగనున్నాయి. పసుపు రైతుల సమస్యలు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కేంద్రం ఈ బోర్డు స్థాపించనుంది. తెలంగాణ రాష్ట్రంలో పసుపు సాగులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిజామాబాద్, కొమురంభీం ఇతర జిల్లాలలోని రైతులకు ఈ బోర్డు ద్వారా మరింత సాయం అందనుంది. కేంద్ర ప్రభుత్వం పసుపు పంటను ఒక ప్రత్యేకమైన పరిశ్రమగా భావించి, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ బోర్డు ఏర్పాటును ప్రకటించింది. మరోవైపు ప్లలె గంగారెడ్డి రైతు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి. ఆయన వ్యవసాయ రంగం మీద అవగాహన, పసుపు రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో అనుభవం ఉన్న వ్యక్తి కావడంతో ఆయన నియామకాన్ని కేంద్రము సమర్థించింది. ఆయన మార్కెట్ ప్రవర్తన, గుణాత్మక అభివృద్ధిపై అనేక మార్గదర్శకాలపై అభిప్రాయం వెల్లడించారు. పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతులకు అనేక కొత్త అవకాశాలు రానున్నాయి. రైతులు పసుపు పంటను మరింత మంచి ధరలలో విక్రయించేందుకు మరింత సహాయాన్ని అందుకుంటారు. దీంతోపాటు పసుపు ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం, నూతన టెక్నాలజీలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచడం వంటి అంశాలపై రైతులకు మరింత అవగాహన పెరుగుతుంది. ఈ కొత్త బోర్డు ఏర్పాటుతో రైతులకు మంచి అవకాశం దక్కనుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అనేక మంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.









## మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్. కోమటిరెడ్డి. పొంగులేటి. తుమ్మల లు
- జిల్లా కు చెందిన ఎంపీలు. ఎ మ్మెల్యే, ఎంఎల్సీలు తదితరులు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 13:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వద్ద మంచుకొండ ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయగా ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు, అలాగే ఖమ్మం జిల్లాలో కూడా రైతులకు ఎలాంటి సాగు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ డబ్బుతో ఎక్కువ ఎకరాలకు నీళ్లు ఇచ్చే మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసుకోవడం అభినందనీయమనీ భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం త్వరలో ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు, తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు, ఈనెల చివరి వారంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భట్టి విక్రమార్క తెలిపారు,ఈ కార్యక్రమంలో సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వర్ రావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యే లు అధికారులు పాల్గొన్నారు,అనంతరం ఖమ్మం జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ తదితర ప్రభుత్వ నాలుగు పథకాలపై ఖమ్మం, భద్రాది జిల్లా ల అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,



## ఆసుపత్రి అపరిశుభ్రంపై ఆగ్రహం వ్యక్తం



- రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 13:** రిమ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సోమవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలను వైద్యులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అలాగే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మరుగుదొడ్లు, మూత్రశాలలు అపరిశుభ్రంగా ఉండడంతో శానిటేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అదిలాబాద్ కు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కేటాయించిందన్నారు. ఆస్పత్రితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు ఉంచాలని సంబంధిత కాంట్రాక్ట్ సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి నిరుపేద రోగులు ఎంతో నమ్మకంతో వస్తారని వారికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దయాకర్ మయూరిచంద్ర నిఖిల్. నిఖిల్. లింగన్న నారాయణ తదితరులున్నారు...

## సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి

### మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింలు.



**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:** తెలుగు ప్రజలకు మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగలు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో పండుగను జరుపుకోవాలని కోరారు ప్రేమ, ఆత్మీయత, అనురాగాలు, మతసామరస్యత చాటే ఈ పండగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మోత్కుపల్లి ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## స్మశాన వాటిక లో 40 లక్షల తో పనులు : చైర్ పర్సన్ జయశ్రీ



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, జనవరి 13:** అబ్దుల్లా పూర్ మెట్ మండలం పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని పసుమాముల గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న హిందూ స్మశాన వాటికలో 40 లక్షల రూపాయలతో జరుగుతున్న స్నానాల గదుల నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ పండుగల జయశ్రీ ఆధ్వర్యంలో కౌన్సిలర్స్ దండెం కృష్ణారెడ్డి, బొర్ర అనురాధ లు పరిశీలించారు, ఈ శ్మశాన వాటికలో రెండవ స్లాబ్ పనులను చేపట్టారు వీటిని వారు పరిశీలించారు, ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్. పండుగల జయశ్రీ రాజు. కౌన్సిలర్ దండెం. కృష్ణారెడ్డి . కౌన్సిలర్ బొర్ర. అనురాధ సురేష్ కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు. నిర్మాణ పనులను నా ణ్యతగా నిర్వహించాలని కాంట్రాక్టర్ రవి ని వారు కోరారు, నిర్మాణ పనులల్లో జాప్యం జరిగిన నాణ్యతలు సక్రమంగా లేకుంటే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు,

## మంద జగన్నాథంకి నివాళులర్పించిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:** మాజీ ఎంపీ మంద జగన్నాథం భౌతికయానికి మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు నివాళు లర్పించారు. హైదరాబాద్ చంపపేట్ లోని మంద జగన్నాథ నివాసంలో ఆయన పార్దివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు నర్సింలు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# సంపాదకీయం..

## ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్థం !

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగుచ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి.చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్దాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ పక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది.అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.

# భగవంతుడికి కృతజ్ఞతగా ఉండాలి

**తిరుమల,జనవరి13( వెలుతురు):**
సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజే సంక్రాంతి. దేవుడికి ఎన్నో సార్లు మొక్కాం కానీ మా మొర ఆలకించడం లేదని అంటుంటారు కొందరు. భక్తితో మొక్కకేస్పాయినా, వాళ్లను మాత్రం లక్షణంగా చూస్తున్నాడని ఆరోపిస్తుంటారు ఇంకొందరు. రోజు గుడికి వెళ్లే వాళ్లు, ఇంట్లో పూజలు చేసి. భగవంతుడిని కొలిచే వాళ్లను పట్టించుకోవడం లేదని వాపోతుంటారు మరి కొందరు. ఆ దేవుడికి మా మీద ఇంకా యకలగలేదని మరికొందరు బాధపడుతూ ఉంటారు. నిజానికి పూజలు, వ్రతాలు, ప్రార్థన... దేవుడి మీద, నమ్మకంతో చేసేవి. మరి భగవంతుడు కరుణించాలంటే... మంచి ప్రవర్తన కలిగి ఉండాలి.

కృతజ్ఞతతో మెలగాలి. దేవుడికి పూజలు చేసేటప్పుడు కోర్కెలు తీర్చమని అడిగేటప్పుడు మనసులో ఎలాంటి దురుద్దేశ్యం ఉండకూడదు. అలాగే అవి ఇతరులకు కీడు చేసేవి కాకూడదు. సుఖాలు, సంతోషాలు కావాలని దేవుడిని అడగడం కంటే నీతి నిజాయితీతో ప్రవర్తిస్తామని.. దేవుడికి మాట ఇవ్వడం ముఖ్యం. భక్తులు దేవుడిపట్ల కృతజ్ఞతతో వ్యవహరిస్తారు. అందుకోసమే పూజలు ప్రార్థరలు, వ్రతాలు చేస్తారు. అలా కాకుండా ఐశ్వర్యం, ఉద్యోగం, పదవి లాంటివి ఇవ్వాలని అడగకూడదు. తెలివి తేటలు, ప్రతిభతో మనిషి వాటిని సాధించుకోవాలి. 'దేవుడా



నీవే నాకు దిక్కు, నేనేం చేయను, నీవే నాకు అన్ని చేసిపెట్టాలని మొక్కుకుంటే ఫలితం ఉండదని పురాణాలే చెప్తున్నాయి. ప్రతి ఒక్కరూ తప్పక ప్రయత్నం చేయాలని సూచించాయి.

గుడికి వెళ్లినప్పుడు దేవుడిని పూజిస్తూ, లోపలున్న చెడు స్వభావాన్ని తొలగించుకోవాలని పురాణాలు చెప్తున్నాయి. దేవుడు గుడి మాత్రమే కాదు ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పూజనీయమే. సాటి మన్నుషులు, చెట్లు, పుట్టలు, ఆకులు,నదులు.. అన్నీ.అందుకే. నదులు, చెట్లను పూజించే సంప్రదాయం వచ్చింది. అంటే మనిషి జీవించడానికి యోగపడే ప్రతిదానికీ కృతజ్ఞత తెలపాలి. పూజించడం. ప్రార్ధన చేయడం కూడా అలాంటివే.

# నదీస్నానం ఎంతో మంచిది

- **సంక్రాంతికి సూర్య నమస్కారం తప్పనిసరి**

**విజయవాడ,జనవరి13( వెలుతురు):**
సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్వా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శుభముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం




09.03 నుంచి 10.48 వరకు ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు.సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం. వ్యవసాయమే ఆధారమైన మన దేశంలో ఈ కనుము నాడు వ్యవసాయ పరికరాలను చక్కగా అలంకరించడం, పశుసంపదకు పూజలు చేయడం, ఎడ్లబండ్లను రంగురంగుల కాగితాలతో అలంకరించడం, పూజించడం కనబడుతుంది. ఈ పర్వదినం రోజు వ్యవసాయదారులందరూ తమ ఇళ్లల్లో చక్కగా పూజలు నిర్వహించుకొని, ఎడ్లబండ్లపై గ్రామవీధులలో ఊరేగుతారు. ప్రధానకూడళ్లలో ఎడ్లబండ్లను ప్రదర్శనగా ఉంచడం పరిపాటి.

# గొబ్బెమ్మలు..ఆటపాటలు...పిండివంటలు

- **సంక్రాంతి సంబరాల్లో అన్నీ ప్రత్యకమే**

**భీమవరం,జనవరి13( వెలుతురు):**
తెలుగు ప్రజలు జరుపుకొనే అతి పెద్ద పండుగ సంక్రాంతి.. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత వాసులు ఈ పండుగను నాలుగు రోజుల పాటు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతిగా జరుపుతారు. గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దులు, పిండి వంటలు, హరిదాసు కీర్తనలు, రథం ముగ్గులు, కోడి పందేలతో సంబరాలు చేసుకుంటారు. ఈ పండుగ తొలి రోజును 'భోగి'గా, రెండో రోజును 'మకర సంక్రాంతి'గా, మూడో రోజును 'కనుమ' పండగగా పిలుస్తారు. ఇక, నాలుగో రోజును 'ముక్కనుమ' అంటారు. కాగా, ఈ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానాలు చేసిన తర్వాత ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని పాతకికి స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలల్లో పాత పనికిరాని వస్తువులను, పీడలను వేసి, తమకు ఉన్న అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం స్టార్ట్ అవుతుంది. మనలో ఉన్న బద్దకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడును ఈ భోగి మంటలలో వేసి నేటి నుంచి నూతన ఆనంద, ఆప్యాయతలతో ఉన్న జీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి ప్రజలు మాట ఇస్తారు. రేగి పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తుంటారు. ఆ పరమ శివుడ్ని ప్రసన్నం చేసుకోవడానికి నారాయణులు బదరికావనంలో ఘోర తపస్సు చేసినప్పుడు.. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరీ ఫలాలని కురిపించడంతో.. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా



భావించి భోగిపండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని చెప్తుంటారు. ఇక, భోగి ముగిశాక సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణంలోకి వస్తాడు. ఆ రోజే మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.. సంక్రాంతి సూర్యుడి పండుగ.. కాబట్టి సూర్యుణ్ని పోలిన గుండ్రని రూపం, ఎర్రటి రంగుతో దీనికి అర్కఫలం అనే నామాకరణం వచ్చింది. సూర్య భగవానుడి ఆశీస్సులు పిల్లవాడికి లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పిల్లలపై పోస్తుంటారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే.. దాదాపు 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై ఈ భోగి పండ్లను పోయవచ్చు అన్నమాట. సూర్యుడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజే భోగి పండగా. ఈ రోజు చలి తారస్థాయికి చేరుకుంటుంది. కాబట్టి, భోగిమంటలు వేసుకోమని సంప్రదాయం వచ్చింది. భోగినాటికి ఉధృతంగా ఉండే చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే ఛాన్స్ ఉంటుంది.. కనుక, భోగిమంటలు వాతావరణంలోకి వెచ్చదనాన్ని నింపడంతో.. సంక్రాంతి నాటికి పంట కోతలు పూర్తవడంతో పాటు పొలాల నుంచి పురుగూ పుట్రా కూడా ఇళ్ల వైపుగా వస్తుంటాయి. వీటిని తిప్పికొట్టేందుకు కూడా భోగి మంటలు ఎంతో ఉపయోగపడతాయి. ఇక, భోగి మంట వెనక మరో అంశం కూడా ఉంది. సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి అడుగుపెడతాడు. దీంతో ఎండ వేడిలో ఒక్కసారిగా చురుకుదనం స్టార్ట్ అవుతుంది. పరిసరాలలోని ఉష్ణోగ్రతలలో ఒక్కసారిగా వచ్చే ఈ మార్పుని తట్టుకునేందుకు శరీరం ఇబ్బందికి గురైతుంది. దీంతో జీర్ణ సంబంధమైన సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. భోగి మంటలతో రాబోయే మార్పుకి శరీరాన్ని రెడీ చేసినట్లవుతుంది. ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి.. భోగి మంటలు కేవలం చలి మంటలే కాదు.. అగ్ని దేవుడిని ఆరాధించుకునే ఒక సందర్భం కూడా.. కాబట్టి భోగిమంటలు వేసుకునేందుకు పెద్దలు కొన్ని సూచనలు చేశారు. హోమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో భోగి మంటను కూడా అంతే పవిత్రంగా ప్రారంభించాలట. ఇందుకోసం సూర్యాదయానికి ముందే నిద్రలేచి స్నానం చేసి.. శుచిగా ఉన్న వ్యక్తి చేతనే భోగి మంటని వెలిగింప చేయాలి.. అది కూడా కర్పూరంతో వెలిగిస్తే చాలా మంచిదని చెబుతారు.

## జాడ్యాలను వదులుకోవాలి

- **సంక్రాంతి ఉత్తేజానికి ప్రతీక**

**శ్రీశైలం,జనవరి13( వెలుతురు):**
పల్లె, పట్నం తేడా లేకుండా ప్రజలందరూ మూడు రోజుల పాటు ఉత్సాహంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి. ప్రతి లోగిలి ఇప్పటికే రంగుల క్రాంతిని సంతరించుకోగా.. భోగి పండుగతో అసలు పర్వదినం ప్రారంభం కానుంది. సూర్యుడు దక్షిణాయంలో ఉండే చివరి రోజుగా భోగిని చెప్పుకొంటారు. ఈ ఏడాది భోగికి మరో విశిష్టత సైతం ఉంది. సోమవారం, పుష్య మాసం, పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో ఈ రోజుని శివ ముక్కోటిగా పండితులు చెప్పుకొంటున్నారు. 110 ఏళ్లకోసారి ఈ అద్భుత కలయిక వస్తుందంటున్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఈ భోగి నాడు ఆవు పేడతో చేసిన పిడకలు, నెయ్యితో పాటు ఇంట్లోని పాత కలప వస్తువులతో వేసే భోగి మంటల్లో మనలోని దుర్గుణాలు సైతం వేసి ఈ సంక్రాంతి నుంచి మనలో ప్రగతి క్రాంతి వెల్లివిరియాలని కోరుకుందాం. ప్రస్తుతం యువతను పెడదోవ పట్టిస్తున్న జాఢ్యాల్లో మద్యం, ధూమపానం, మత్తు పదార్థాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఏడాది భోగి మంటల్లో మనలోని చెడు వ్యసనాలన్నీ వేసి దహనం చేయాలి. గత ఏడాది ఉమ్మడి జిల్లాలో అక్రమ మద్యం, గంజాయి పట్టుకున్న ఘటనలు సుమారు 500 పైగా చోటు చేసుకున్నాయి. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు ఈ గణాంకాలే నిదర్శనం. ఇటువంటి వాటిని ఈ ఏడాది నుంచే దూరం చేసుకుందాం. ప్రస్తుతం సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న మరో జాఢ్యం సెల్‌ఫోన్. ప్రజలందరూ రోజులో ఎక్కువ సమయం దీనికే అతుక్కుపోతున్నారు. గడుపుతూ..కుటుంబం, పిల్లలు, భవిష్యత్తును దూరం చేసుకుంటున్నారు. దీన్ని వినియోగించే సమయాన్ని చాలా వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇకపోతే పర్యావరణానికి హాని తలపెడుతున్నప్లాస్టిక్ భూతం వేగంగా విస్తరిస్తుంది.

ఇలా నిత్యం టన్ను పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు పోగవుతున్నాయి. పర్యావరణ పరిరక్షణకు మన వంతు కర్తవ్యాన్ని నిర్వహిద్దాం. మరో వైపు అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, రహదారుల విస్తరణ పేరుతో నరికేస్తున్న చెట్ల స్థానంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ఈ సంక్రాంతి నుంచే శ్రీకారం చుడదాం.ఉమ్మడి జిల్లాలో సుమారు 50శాతం మంది కాలు కదపకుండా బద్దకానికి బద్దులైపోయారు. దీంతో అనేక మంది రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రజలు తమ బద్ధకాన్ని విడిచిపెట్టి.. నిత్యం ఉదయాన్నే నడక, వ్యాయామం చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు జీవితాన్ని ఉత్సాహంగా గడపాలని ఆశిద్దాం.

# మిత్రమా... నీకు మేమున్నాం

**నూతనకల్, వెలుతురు:-**




ఒకరికి ఒకరు తోడు అంటుంటాం.. పక్క వాడికి సహాయం చేయడంలోనే మాకు ఆనందం.. మాతో చదువుకున్న వాడు ఇబ్బందుల్లో ఉంటే చూస్తూ ఎలా ఊరుకుంటాం అంటున్నారు నూతనకల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2006-2007 సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు. ఆత్మకూర్ మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన వారి స్నేహితుడు రావుల నరేష్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో తనను కలిసి పరామర్శించారు.. తన ఆర్థిక పరిస్తితిని గ్రహించి ఉన్న ఫలంగా చేతనయినా సహాయం అందించారు.. ఈ మేరకు ఉన్న ఫలంగా ఒక 4500 రూపాయలను సహాయంగా అందించారు.. తన ఆరోగ్య రిత్యా ఆర్థికంగా ఎలాంటి సమస్య వచ్చినా ఆదుకోవడానికి మేమున్నాం అంటున్నారు ఆ ఫ్రెండ్స్.. అయితే ఆదివారం నూతనకల్ మండల పరిధిలోని ఐఎల్ఆర్ గార్డెన్స్ లో తమ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నరు.. ఆ కార్యక్రమానికి తమ స్నేహితుడు రాకపోవడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీయగా తనకు జరిగిన ప్రమాదం విషయం తెలుసుకోని తనను పరామర్శించేతందుకు వెళ్లినట్టు వారు తెలిపారు... ఈ కార్యక్రమంలో ఇమ్మడి వెంకన్న, చింతాల్.. లింగచారి, నకిరకంటి చిరంజీవి, నెల్లుట్ల మహేష్, గాజుల నవీన్, పోలేపాక నవీన్, మంద రవి, కొనతం అశోక్, మచ్చ అశోక్, పాలడుగుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మేడిపల్లి వెలుతురు:**

సామజిక స్పృహతో స్వచ్ఛంద సంస్థలు పనిచేయడం గొప్ప విషయమని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.సోమవారం బోడుప్పల్ లోని తన నివాసంలో అక్షిత ఫౌండేషన్ అధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ ను ఫౌండేషన్ చైర్మన్ బిట్టు నల్లతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్,నవీన్,చందు,కార్తీక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ క్రీడలకు యాభై ఏండ్లు

**నూతనకల్, వెలుతురు:-**

గ్రామీణ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డిలు అన్నారు... సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రీడోత్సవాలను ప్రారంభించారు.. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, మతసామరస్యానికి, కుల అంతరాలకు రూపుమాపడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి యువత చెడు దారిలో ప్రయాణించకుండా మత్తు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా సాంస్కృతి సాంప్రదాయకంగా గత 50 సంవత్సరాల నుండి డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడలలో గ్రామ యువత పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు.. అంతకుముందు ఎస్ఎఫ్ఐ జెండాను పంతం శ్యామ్, డీవైఎఫ్ఐ జెండాను పులుసు శ్రావణ్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు బత్తుల సుధాకర్, మండల నాయకులు అంజపెల్లి లక్ష్మయ్య, బొజ్జ శ్రీనివాస్, తొట్ల లింగయ్య, శాఖా కార్యదర్శులు కూసు సైదులు, బత్తుల తిరుమలేశ్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘ నాయకులు బాణాల శివారెడ్డి, కూసు రాంబాబు, తొట్ల హరీష్, పంతం సురేష్, పెద్దింటి వినయ్ రెడ్డి, శ్రీరామ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు...



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాచాల



**తిరుమల వెలుతురు:**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సందర్భంగా ఆలయం వెలుపల రాచాల మీడియాతో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పర్వదినాన శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# సంక్రాంతి పండగను సుఖసంతోషా లతో జరుపుకోవాలి

**- తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీల్ వెల్ కార్పొరేషన్ సిఎండీ బండారు సుబ్బారావు....**



వెలుతురు, సిటీ కల్చరల్ 13,జనవరి:
తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సంక్రాంతి పండగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ప్రముఖ సా మాజిక సేవకులు, సీల్ వెల్ కార్పొరేషన్ సిఎండీ బండారు సుబ్బారావు ఆకాంక్షించారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్య కాలం ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖసంతో షాలు, సిరి సంపదలతో భోగ భా గ్యాలతో సంక్రాంతి పండగను ఆనం దంగా జరుపుకోవాలని కోరారు. భోగభాగ్యాలు ఇచ్చే భోగి సరదాల ను నిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ కొత్త సంవత్సరంలో కొత్త వెలుగుల ను నింపాలని తెలుగు రాష్ట్రాల ప్ర జలకు, బంధువులకు మిత్రులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ పండుగ సందర్భం గా చిన్నారులు పతంగులను ఎగర వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# మంద జగన్నాథం అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు పొన్నం. జూపల్లి





**వెలుతురు, ఎల్ బి నగర్, జనవరి 13:**
ఎల్ బి నగర్ నియోజక వర్గం చంపాపేటలోని మాజీ ఎంపీ మందా జగన్నాథం నివాసంలో ఆయన పార్థివ దేహానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు సహా పలువురు నేతలు నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపం ప్రకటించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు తదితరులు మాట్లాడుతూ మాజీ ఎంపీ మందా జగన్నాథం చేసిన సేవలను కొనియాడారు, వైద్య సేవలను చేస్తూ ఆయన ప్రజలకు మరింతగా సేవలు అందించాలని రాజకీయంలోకి వచ్చారని తెలిపారు.అలాగే ఆయన పార్థివ దేహాన్ని చంపాపేట్ లోని వారి నివాసం నుండి సైదాబాద్ దోభిఘాట్ లోని స్మశాన వాటిక వరకు అంతిమయాత్రలో మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, కాంగ్రెస్ నేతలు మధుయాష్కి , సంపత్ కుమార్,మందకృష్ణ మాదిగ ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు,

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుమారుడు వైభవ్ గౌడ్ ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి వెలుతురు జనవరి 13**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కుమారుడు వైభవ్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వైభవ్ గౌడ్ ను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వైభవ్ గౌడ్ మాట్లాడుతూ వెయ్యి ఏళ్ల కిందటి మహిమ గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. కార్యక్రమంలో మోకిల ఎస్సై కోటేశ్వరరావు, ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉన్నారు.



# మూడవ రోజుకు చేరిన కొండకల్ తాండ గిరిజనుల రిలే దీక్షలు

- శంకర్పల్లి ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలి
- మద్దతు తెలియజేసిన సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్

**శంకర్ పల్లి వెలుతురు జనవరి 13**

శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ తాండ గ్రామంలో గిరిజనుల రిలే దీక్షలు మూడవ రోజుకు చేరింది. ఈ దీక్షలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ కొండకల్ తాండ లో గిరిజనుల భూములు కాజేయాలనీ చూస్తున్న అపర్ణ కంపెనీ, గ్రీన్ మార్క్ కంపెనీ యాజమాన్యాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ భూములు కబ్జా కి గురవుతున్న స్థానిక ఎమ్మార్వో ఏం చేస్తున్నాడని వెంటనే ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కొండకల్ గ్రామానికి చెందిన విక్రం రెడ్డి గిరిజనుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని



హెచ్చరించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతోటి ఇదంతా జరుగుతుంటే ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ గుడ్డు గుర్రానికి పళ్ళు తోముతుందా అని ఏద్దేవా చేసారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలనీ లేనిపక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. మరో లగచర్ల గా మారకుండా ప్రభుత్వం కబ్జాదారులపై చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండకల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి.

## - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో పెద్ద ఎత్తున బీసీల సభ నిర్వహించి బీసీలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని చెప్పి వాగ్దానాలు ఇచ్చిందని వెంటనే సంక్రాంతి కానుకగా బీసీ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కులాల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి బీసీ కుటుంబానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా 5 లక్షల రుణం మంజూరు చేయాలని అంతేకాకుండా ప్రభుత్వం సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ సందర్భంగా జాజుల పేర్కొనారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

## మండి పడిన బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 13:**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని అక్రమంగా అరెస్టుచేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు,పూటకో అక్రమ కేసు పెట్టడం.రోజుకో బీఆర్ఎస్ నేతనుఅన్యాయంగాఅరెస్టుచేయడం రేవంత్ సర్కారుకు ఓ అలవాటుగా మారిందని కేటీఆర్ విమర్శించారు, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి దిగజారుడు పనులకు దిగుతున్నారనీ కేటీఆర్ మండిపడ్డారు,పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను వెనకేసుకొచ్చి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఏకపక్షంగా అరెస్టుచేయడం పూర్తిగా అప్రజాస్వామికమని కేటీఆర్ అన్నారు,హుజూరాబాద్ నియోజకవర్గంలో రైతురుణమాఫీని ఎగ్గొట్టి, దళితబంధుకు పాతరేసిన కాంగ్రెస్ సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేకే ముఖ్యమంత్రి ఈ అణచివేత చర్యలకు దిగుతున్నారని విమర్శించారు, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన సీఎం రేవంత్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిందిపోయి ప్రజల పక్షాన ప్రశ్నించిన కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడమే మీ ఇందిరమ్మ రాజ్యమా ? అంటూ కేటీఆర్ ప్రశ్నించారు, పోరాటాలే ఊపిరిగా పుట్టిన గులాబీ పార్టీ నేతల ఆత్మస్థయిర్యాన్ని ఇలాంటి చిల్లర చేష్టలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ దెబ్బతీయలేదని అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు,

**అరెస్ట్ కు కారణం..**

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్. ఈడ్చుకెళ్ళిన పోలీసులు , కరీంనగర్ లో జరిగిన సంఘటన నేపథ్యంలో పోలీసులు ఆయన ను అదుపులోకి తీసుకున్నారు, కాగా ఆయన ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పై 5 వందల కోట్ల రూపాయల ఆరోపణ. ఎమ్మెల్యే సంజయ్ పై వివాద వ్యాఖ్యలు, అధికారులపై నోటి దురుసు వల్లే అనేక సమస్యల కారణంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని పోలీసులు అరెస్ట్ చేసినట్లుగా తెలుస్తోంది,



# అంతటా సంక్రాంతి జోష్..

- కిటకిటలాడుతున్న గాలిపటాల దుకాణాలు
- కొనుగోలుదారులతో సందడిగా మార్కెట్లు..



**వెలుతురు, సిటీ కల్చరల్ 13,జనవరి :**

సంక్రాంతి పండుగ వాతావరణంలో ప్రజలందరూ నిమగ్నమయ్యారు. సంక్రాంతి అంటేనే భోగి మంటలు, ముగ్గులతో పాటు పతంగులు ఎగురవేయడం ఆనవాయితీ. ఇప్పటికే ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పిల్లలు అందరూ గాలిపటాలు ఎగురవెస్తూ సందడి చేస్తున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో రకర కాలు, వివిధ రంగుల్లో తయారు చేసిన గాలిపటాలు, మాంజాలను విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ఈక్రమంలో ఏటా అంబర్ పేటలోని శివంరోడ్డు లేబర్ అడ్డ వద్ద ప్రత్యే కంగా పతంగులు, మాంజా, దారం విక్రయాలు భారీగా కొనసాగుతు న్నాయి. చుట్టూ ఉండే కాలనీలు, బస్తీలు, అపార్ట్మెంట్లు, గేటెడ్ క మ్యూనిటీవాసులు ఇక్కడికే వచ్చి కొనుగోళ్లు చేస్తుంటారు. సోమవారం అంబర్ పేటలోని శివం రోడ్డు లేబర్ అడ్డ వద్ద మార్కెట్లో ఒక్కో పతంగు రూ.5 నుంచి రూ. 80 వరకు విక్ర యించారు. అదే విధంగా కేవలం దారంతో తయారు చేసిన స్థానిక మాంజా ఒక్కొక్కటీ రూ.50 నుంచి రూ.800 వరకు ఉందని, గత సంవ త్సరం కంటే ఈ సంవత్సరం విక్ర యాలు బాగా కొన సాగుతున్నా యని వ్యాపారులు చెబుతున్నారు.

# శంకర్ పల్లి లో ఘనంగా కైట్ ఫెస్టివల్

- కైట్ ఫెస్టివల్ ఉత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

**శంకర్ పల్లి వెలుతురు జనవరి 13**





శంకర్ పల్లి పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సాతా విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్ లో మున్సిపల్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మాజీ జెడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, శంకరపల్లి మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్, శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, నాయకులు జూలకంటి గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, పాపి రెడ్డి గారి రఘునందన్ రెడ్డి, పోతిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, మిరియాల రామకృష్ణ,కావలి రవీందర్, ఉప్పరి మౌనేష్ సాగర్, మోముల కృష్ణ, దుర్గాప్రసాద్ గౌడ్ తోపాటు స్థానిక యువకులు పాల్గొన్నారు.






## తెలుగు ప్రజలకు బిసి ఉద్యమ నేత లింగంగౌడ్ సంక్రాంతి శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:**



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా సుఖ,సంతోషాలు ఆనందాలు వెల్లు విరియాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రజలు సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో తుల తూగాలని జాజుల ఆకాంక్షించారు




## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**వెలుతురు, చారకొండ 13 జనవరి:**

చారకొండ మండలం జూపల్లి గ్రామంలో ఎలుక శ్రీను, పలుస ఎల్లయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నా రాయణ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ లు జూపల్లి లోని వారి నివాసం వాదకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అ నంతరం చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి. ఇరు కుటుం బాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కె ట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, మా జీ సర్పంచ్ బలేమియ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కె. ముస్తఫా (ముజ్జుభాయ్),నాయకులు అలీ భాయ్,రామస్వామి, మల్లేష్, సి రాజ్, బిక్కన్, ఎస్ కె.అస్లాం, భగ వత్, మల్లికార్జున్, కార్తీక్,రాజు యాదవ్, ప్రశాంత్, అంజయ్య, వెంకటయ్య, జంగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### యాకూబ్ నాయక్ రామన్నపేట ఎంపీడీవో

**రామన్నపేట వెలుతురు జనవరి 13**



మండల పరిసర గ్రామ ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు వివిధ శాఖల అధికారులకు పాత్రికేయ మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సంక్రాంతి పండగను మీరందరూ సుఖ సంతోషాలతో, జరుపుకోవాలని ఆ భగవంతుని యొక్క ఆశీర్వాదం మీ అందరి పైన ఉండాలని ఆర్థికంగా మీ కుటుంబాలు ముందుకు సాగాలని రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్ పత్రికా ప్రకటనలో తెలిపినారు.

## మోతి మాత జాతర వేడుకల్లో పాల్గొన్న టిజిఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 13:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల్ ఉప్పర్ పల్లి తండాలో గల మరిగమ్మ మోతి మాతను టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ మోతి మాత జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం మోతి మాత జాతర నిర్వాహకులు టిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, జహీరాబాద్ మండల్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ సమీ, కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ కుతుబుద్దీన్, తాజుద్దీన్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# చేనేత సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా

**- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



**సూర్యాపేట వెలుతురు జనవరి 13:**

సూర్యాపేట చేనేత సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణా రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత ,జౌళి కార్మికుల అభివృద్ధి కోసం ఇప్పటికే 168 కోట్లు కేటాయించడం జరిగింది తెలిపారు. చేనేత అభయ హస్తం మూడు పథకాలు చేనేత కార్మికులకు అభివృద్ధికి తోడ్పడుతుందని వెల్లడించారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. జియో ట్యాగ్ సహకార సంఘం భవనం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అనంతరం చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల భరోసాగా అభయహస్తం లో పొదుపునిది భద్రత భరోసా మూడు పథకాలను అమలు చేస్తూ 168 కోట్లు ప్రకటించడం ధన్యవాదాలు తెలుపుట గురించి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని కలవడం జరిగిందని తెలిపారు అలాగే కొంతమంది చేనేత కార్మికులకు జియో టాగ్ రాలేదని అలాగే 75 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సూర్యాపేట చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థకు చేరిందని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు కూలటానికి సిద్ధంగా ఉన్న సహకార సంఘం భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు ,కోశాధికారి బాల్నేని మల్లయ్య ,సంఘ నాయకులు గండూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్, యలగందుల సాయి నేత, ముశం హరి ,మోత్కూరి మధు ,రుద్ర దామోదర్ కోట రమేష్, ముషం సూర్యం , సూరేపల్లి మార్కండేయ, యలగందుల లక్ష్మయ్య , ముషం శ్రీధర్ ,బూర రవి ,మానుపురి వెంకటాచలం, జెల్లా శివాజీ ,రుద్ర నారాయణ ,బిక్షపతి జెల్ల సూర్యనారాయణ సంగి శెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు జెడ్పిటిసి రేసులో కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

- **సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రామన్నపేట**



**వెలుతురు న్యూస్ జనవరి 13**

ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన సొంత మండలమైన ఆత్మకూర్ జెడ్పిటిసి బరిలో ఉంటాడని గౌడ సామాజిక వర్గం బలంగా ఉన్న మండలం కావున రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వాదం బలంగా ముందుకు తీసుకువెళ్లాలని గౌడ సామాజిక ప్రజలు తెలిపినారు. వాస్తవానికి కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) గత ఆరు సంవత్సరాల నుంచి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అభివృద్ధి కోసం ప్రతి మండల కేంద్రంలో ఈ తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను మండల కేంద్రంలలో ఏర్పాటు చేయాలని గౌడుల యొక్క ఆత్మాభిమానాన్ని దెబ్బ తినకుండా వారి యొక్క ఆశయ సాధన కోసం పోరాటం చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా హెడ్ కోటర్ లో ధర్మ బిక్షం యొక్క విగ్రహం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి అణిచివేయబడ్డ గౌడ సోదరుల యొక్క ఆశయాలను సాధించడమే, లక్ష్యంగా బీసీ నినాదం బలంగా వినిపించాలని లక్ష్యంతో బరిలోకి దింపాలని, గౌడ సోదరులు ఆత్మకూర్ మండలం వివిధ గ్రామాల ప్రజలు గౌడ సోదరులు ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని ఒక సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ముందుకు సాగుతున్న కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల )ను జడ్పిటిసి గా ఆత్మకూర్ మండలం నుంచి కావాలని కోరుకుంటున్నారు. వాస్తవానికి కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) అన్ని రాజకీయ పార్టీల యొక్క అండదండలతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇప్పటికీ సొంత ఖర్చులతో వివిధ మండలాలలో సర్దార్ సర్వాయి పాపన్న నాలుగు విగ్రహాలను ఏర్పాటు చేసినారు. భువనగిరి హెడ్ కోటర్ మోత్కూరు యాదగిరిగుట్ట లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను డొనేట్ చేసినారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# చైన్నై క్రికెట్ కి సెలక్షన్ అయిన యువకునికి

- **స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఆర్థిక సాయం**

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 13:**



సంస్థాన్ నారాయణపురం మండలలోని వెంకం భాయ్ తండా కు చెందిన కొర్ర సాయిరాం క్రికెట్ సౌత్ జోన్ చైన్నై కి నిమితులైన సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ యువకుడిని సన్మానించి అనంతరం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి యువకులు క్రీడల పై దృష్టి సారించి వెలుగులోకి రావాలని కోరారు. ఎంతోమంది క్రీడాకారులు వారి ప్రతిభను బయటికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువకేంద్రం అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్,నీళ్ల లింగస్వామి, సురపల్లి వెంకటేష్,నీల్ల శ్రీధర్, దోర్నాల శ్రీను, రాసాల యాదయ్య, పాలకుర్ల యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేష్,పాశం రాములు,తండా వెంకటేష్,విరమల్ల వెంకటేష్, ఉప్పల శ్రీను, బుగ్గ రాములు, దూసరి శ్రీను, పేరా రమేష్, చిలివేరు శంకర్, నీళ్ల నాగరాజు,రాపర్తి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# మోతి మాత జాతర మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- **ఆలయం వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం...**
- **ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తాం..**
- **ఎంపీ సురేష్ శెట్కార్, మాజీ మంత్రి చంద్ర శేఖర్ హామీ...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 13:**

సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం లో శ్రీ మరిగమ్మ మోతిమాత జాతర మహోత్సవం లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం అని అన్నారు, ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మక్సుద్, హన్మంతరావు పటేల్, రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టియుసిఏఫ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ, ఏఎంసి డైరెక్టర్లు కిషన్ రాథోడ్, వంశీ రాజ్, మాజీ జడ్పీటిసి కిషన్ పవార్ కాంగ్రెస్ నాయకులు చందర్ నాయక్ , శంకర్ నాయక్, ప్రేమ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ కాలేదని మాజీ మంత్రి హరీష్ రావు కు రైతుల విన్నపం...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 13:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు రెండు రుణమాఫీ చేస్తామని చెప్పి తమకు రుణమాఫీ చేయలేదని మాజీ మంత్రి హరీష్ రావుకు రైతులు విన్నవించుకున్నారు. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఉప్పరపల్లి తాండ లో జరుగుతున్న మోతిమాత జాతర ఉత్సవాల్లో మాజీ మంత్రి పాల్గొనడానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఉన్న గోవింద్ పుర్ గ్రామ రైతులు మాజీ మంత్రి హరీష్ రావును ఆపి రుణమాఫీ కాలేదని గోడును వెల్లవొచ్చుకున్నారు. రైతు భరోసా సైతం వర్షాకాలంలో చెల్లించలేదని రైతులు హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇంకా గట్టిగ మాట్లాడాలని రైతులు సూచించారు. దీనికి స్పందించిన హరీష్ రావు ఇంకా గట్టిగా కొట్లాడుతానని రైతులకు హామీ ఇచ్చారు.



## సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్న బహుజన సంఘాల నాయకులు



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 13:**
మిర్యాలగూడలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్న బహుజన సంఘాల నాయకులు కొమ్ము శీనన్న జాజుల లింగం గౌడ్ చిన్నపంగు శ్రవణ్ రమేష్ ముదిరాజ్ కొమ్ము కిరణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల శివ దీక్ష

**చౌటుప్పల్ వెలుతురు జనవరి 13:**



సోమవారం రోజున తేది 13-1-2025 పౌర్ణమి సోమవారం సంస్థాన్ నారాయణ పురం లోని శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం పిఠాధిపతి శ్రీ శంకర్ గురుస్వామి చేతుల మీదుగా అంకిరెడ్డి గూడెం శివ స్వాములు శివ దీక్ష మాల ధరించడం జరిగింది. శివ దీక్ష ను అంకిరెడ్డి గూడెం సన్నిధానం గురుస్వామి బత్తుల జంగయ్య గౌడ్ గురుస్వామి, గుండు మల్లప్ప శివ స్వామి, చేపూరి వెంకటేశ్వర్లు శివ స్వామి, గోశెట్టి సాయి శివ స్వామి, బీమగోని లాలుప్రసాద్ శివ స్వామి, బత్తుల భరత్ శివ స్వామి స్వికరించడం జరిగింది.

## చైనా మాంజా అమ్మితే క్రిమినల్ చర్యలు





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 13 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండలంలో ఎక్కడైనా చైనా మాంజ అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్ ఐ శంకర్ హెచ్చరించారు. సోమవారం నాడు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన పట్టణం లోని పలు దుకాణాలు తనిఖీ చేసి చైనా మాంజ, నైలాన్ మాంజ అమ్మే విషయాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరూ సుఖ శాంతులతో జరుపు కొవాలని అన్నారు. ఎక్కడ కూడా పతంగుల కూ చైనా మాంజ వాడకూడదని అన్నారు. దీని వల్ల మనుషులకే కాకుండా పక్షులకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ఎక్కడ ఈ మాంజ అమ్మినా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమములో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఘనంగా భవానీ మాత యజ్ఞం



**జహీరాబాద్ వెలుతురు జనవరి 13:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక పరిధిలో గల హెూతి కె గ్రామ శివారులోగల సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవానీ మాత మరియు మహేశ్వరి మాత మందిరము నందు ప్రతి సంవత్సరానుసారము ఈ సంవత్సరము కూడా శ్రీ క్రోదినామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి అయిన సోమవారం నాడు ప్రజల యొక్క బాధ నివారణార్థము లోక కళ్యాణము గూర్చి కుడంబల్ ఆయిచే సంకల్పించిన భవానీ మాత యజ్ఞం వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీమతి జగదాంబ శ్రీమత్ పూజారి దంపతులచే భక్తుల సమక్షంలో ఘనంగా భవాని మాత యజ్ఞము నిర్వహించబడినది .ఇట్టి కార్యక్రమంలో శివాజీ జాదవ్, గడ్డంజనార్ధన్, నరసింహారెడ్డి , తాండూర్ హరి, సగ్గం శ్రీనివాస్, విట్టల్, బెజిగం లక్ష్మణ్, సత్యనారాయణ, నిజాంపేట్ రమేష్ గుప్తా, బాబు, సంతోష్, శ్రీనివాసరావు, రవి, మాణిక్ రావు, శ్రీనివాస్ గుప్తా, మెదక్ సుధాకర్, బిజెపి నాయకులు అశోక్ బెలిగేరి ,కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాత యజ్ఞంను విజయవంతం చేసినారు.

# స్థానిక ఎమ్మెల్యే కు డబ్బులు ఇచ్చామనే ఆరోపణ పూర్తిగా అవాస్తవం

- మమ్మల్ని రాజకీయాల్లోకి లాగవద్దు
- బిఆర్ఎస్ నేత ఆరోపణలని ఖండించిన యాదగిరిగుట్ట కొండపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వర్తక వెల్ఫేర్ సంఘం



**వెలుతురు, యాదగిరిగుట్ట , జనవరి 13**
తాము తమ వర్తక సంఘం తరఫున స్థానిక ఎమ్మెల్యే గారికి డబ్బులు ఇచ్చినట్లు బిఆర్ఎస్ సీనియర్ నేత చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, ఆయన ఆరోపణలను తాము తమ సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని యాదగిరిగుట్ట కొండపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వర్తక వెల్ఫేర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొన్నె రమేష్ ,అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు తాము గత 50 సంవత్సరాలకు పైగా తమ తాతల కాలం నుండి కొండపైన చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకొని భక్తులకు సేవ చేస్తున్నామని అన్నారు. కేవలం తాము వ్యాపార దృక్పథంతోనే కాకుండా భక్తులకు సేవలు అందిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా స్థానికంగా ఏ పార్టీ ఎమ్మెల్యే ఉన్నా వారిని గౌరవంగా, సాంప్రదాయ పూర్వకంగా కలుస్తుంటామని వారు తెలిపారు. అంతమాత్రాన తాము ఎమ్మెల్యేకు డబ్బులు ఇచ్చినట్లు కాదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గారు ఎవరు ఉన్నా వారిని కలిసి తమ సమస్యలు సాధక బాధకాలు చెప్పుకుంటూ ఉంటామని అన్నారు . అదే రకంగా ఇప్పటివరకు అందరి ఎమ్మెల్యేలను కలిశామని, తమ సమస్యలు వారికి చెప్పుకున్నామని తెలిపారు . అదే రకంగా ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే ను కూడా తమ సమస్యలు తెలియజేయడానికి తరచుగా కలుస్తున్నామని అన్నారు. సుమారు 112 దుకాణాలు ఉన్న తమ సంఘానికి యాదగిరిగుట్ట పునర్నిర్మాణం తర్వాత కొండపైన కేవలం 10 షాపులు మాత్రమే కేటాయించారని అన్నారు. కొండపైన 10 షాపులు మాత్రమే కేటాయించడం వల్ల అనేక ఇబ్బందులు సమస్యలు తలచుతున్నాయని ఎమ్మెల్యేకు విన్నవించామని తెలిపారు. కాగా కొండపైన మరో 15 షాపులు కేటాయించి అంచలంచలుగా దుకాణాలు పెంచుతామని ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారని, ఈ మేరకు మాత్రమే వారిని కలుస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వస్తున్నామని అన్నారు . అంతేకానీ తాము స్థానిక ఎమ్మెల్యేకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు . కానీ బిఆర్ఎస్ సీనియర్ నేత తమ సంఘం తరపున ఎమ్మెల్యే గారికి పెద్ద ఎత్తున డబ్బులు అందజేశామని తమపై చేసిన ఆరోపణ వాస్తవ దూరం అని, పూర్తిగా అవాస్తవమని అన్నారు .

ఇలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని అన్నారు. తమను రాజకీయాల్లోకి లాగ వద్దని అన్నారు. అదేవిధంగా కొండపైన ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని ఎవరికైనా సంఘం సభ్యులకు ఆపద ఉంటే అనారోగ్యం పాలైతే సంఘం తరపున ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. తమ సంఘం పూర్తిగా స్వచ్ఛంద సేవా సంస్థ అని అన్నారు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తమ దుకాణదారుల దుకాణాలు రెన్యువల్ అవుతాయని తెలిపారు. ఇలా అనేక కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ స్వచ్ఛందంగా సేవ చేస్తూ వస్తున్నామే తప్ప తాము ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. తాము కేవలం ప్రభుత్వాలకి విన్నవించుకుంటామని పార్టీలతో తమకు సంబంధం లేదని అన్నారు. తాము స్థానిక ఎమ్మెల్యే కు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని ఆ ఆరోపణలు పూర్తిగా ఖండిస్తున్నామన్నారు . ఎమ్మెల్యేకు తాము డబ్బులు ఇవ్వలేదని నిరూపించుకోవడానికి తమ సంఘం తరఫున సంఘం సభ్యులమంతా ఏ ప్రమాణానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. సమావేశంలో వర్తక సంఘం గౌరవ సలహాదారులు తడక వెంకటేష్, కైరం కొండ నవీన్ కుమార్ , సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు , కోశాధికారి గుండ్లపల్లి నరసింహ , ఉపాధ్యక్షులు గుజ్జ శ్రీనివాస్, కీసరి బాలరాజు, వడ్లోజు వెంకటేష్ , సహాయ కార్యదర్శులు గడ్డమీది రాజు, కన్నాయి సుగుణ సంఘం సభ్యులు ఆరే శ్రీధర్ గౌడ్ , జెల్ల భాను, బెజుగం శివకుమార్, కలకుంట్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మరిగమ్మ మోతి మాత జాతర

- తాండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్ దే
- గిరిజన బందు 12 లక్షలు ఇస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం...
- గిరిజన విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ ఆపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ సర్కార్...
- మాజీ మంత్రి హరీష్ రావు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 13:**
తమ ప్రభుత్వ హయాంలోనే మోతి మాత ఆలయాన్ని అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఉప్పరపల్లి తండాలో నిర్వహించిన మోతి మాత జాతర ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డీసీఎంస్ చైర్మన్ శివ కుమార్, మాజీ టిఎస్ఎస్ సిసిడిసి చైర్మన్ వై.



నరోత్తమ్ లతో కలిసి ఆయన పాల్గొని సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. స్థానికంగా ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మోతీమాత జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సంగారెడ్డి జిల్లాతో పాటుగా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి ప్రజలు మోతీమాతా జాతరలో పాల్గొనేందుకు వస్తుంటారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మోతి మాత ఆలయం వద్ద భక్తుల సౌకర్యం కొరకు రహదారి నిర్మాణం, విద్యుత్తు సౌకర్యం, కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలు గా చేసి అన్ని రకాల సౌకర్యాలు తీర్చామని కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన అభివృద్ధిపై ఊసే లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో గిరిజన బందు 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ 10 శాతం రిజర్వేషన్ తో విద్య ఉద్యోగాలలో గిరిజనులకు అవకాశం ఇచ్చారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాలకు తాగునీటి వసతులు కల్పించారని గుర్తు చేశారు. విదేశాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ఇచ్చిన విధంగా ఓవర్సీస్ స్కాలర్షిప్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, మహిళలకు కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ కూడా అమలు చేయలేదన్నారు. ఇక్కడికి వచ్చిన భక్తులందరికీ మంచి జరగాలి, శుభం జరగాలని అమ్మవారిని కోరుకుంటున్నాని తెలిపారు. ఈ రోజు మోతి మాత జాతర ఉత్సవాల్లో పాల్గొన్న వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు జైపాల్ రెడ్డ, మాజీ మార్కెట్ చైర్మన్ లు గుండప్ప ,రామకృష్ణ రెడ్డి ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కొహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్లా, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్,మోహిఉద్దిన్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సురేష్, రవికిరణ్ , జగన్, నియోజకవర్గ ఎస్సీ,ఎస్టీ ,బీసీ అధ్యక్షులు,బిఆర్ఎస్ యువ నాయకుడు మహమ్మద్ జుబెర్, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిజర్ యఫై ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

## ఉత్సాహంగా పాల్గొన జహీరాబాద్ పట్టణ మహిళలు..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 13:**
మహిళలకు సాధికారత సమానత్వం కోసం ఖిజర్ యఫై పరితపనకు ఇది నిదర్శనమని న్యాల్కల్ మండల మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్ అన్నారు. సోమవారం నాడు ఖిజర్ యఫై గోల్డ్ కప్.3 క్రికెట్ టౌర్నమెంట్ లో భాగంగా మహిళల కోసం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పట్టణానికి చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని పోటీల్లో పాల్గొన్నారు. మంచి ముగ్గుల ప్రదర్శన కనబర్చిన నవణిత అల్లిపూర్ విజేతగా నిలవగా, రెండవ బహుమతిని లలిత అల్లిపూర్, తృతీయ బహుమతిని సింధు హౌజింగ్ బోర్డు కాలానికి వరించింది. ప్రథమ బహుమతి 8 వెయ్యిలు విలువగల బహుమతిని ఇవ్వగా, రెండవ బహుమతి 5 వెయ్యిలు విలువగల బహుమతిని ప్రదానం చేయగా, తృతీయ బహుమతి 2500 విలువగల బహుమతులను డాక్టర్ మనస రెడ్డి, న్యాల్కల్ మండల జడ్పిటిసి స్వప్న భాస్కర్, ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేడమ్ పద్మ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో రాణించి పురుషులకు ధీటుగా నిలవలనే ఉద్దేశంతో ఖిజర్ యఫై ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయం అని, రాబోయే రోజుల్లో వారు మరిన్ని వేదికల ద్వారా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ముగ్గుల పోటీలు ఆర్గనైజర్ జ్యోతి పండల్, పి మంజుల, మహిళ జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో న్యాయవాది అనూష, రేఖ, గాయని సంధ్య పటేల్, పి మంజుల, గాయత్రి, సింధు, లలిత, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## - తిమ్మాపూర్ సిఐ కర్ర స్వామి.

**తిమ్మాపూర్ వెలుతురు జనవరి 13:**
గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గం లో నడవాలని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ర స్వామి సూచించారు.రామక్రిష్ణకాలనీ కి చెందిన నలుగురు యువకులు భూతం శ్రీకాంత్, భూతం రాకేష్, కిన్నెర శ్రీనివాస్, కల్లెం అజయ్ లు ఆదివారం సంక్రాంతి సీజన్-10 పేరిట రామక్రిష్ణకాలనీ లో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన స్వామి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత గంజాయి, మద్యం తో పాటుగా సోషల్ మీడియా కు అలవాటై విలువైన సమయాన్ని, జీవితాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి వ్యసనాలకు అలవాటై కేసులపాలైతే ఉద్యోగాలకు





దూరమవుతారని అన్నారు.క్రీడలను ప్రోత్సహించే వివిధ పార్టీలకు చెందిన నాయకులకు అభినందనలు తెలిపారు. చెడు మార్గం లో వెళ్లే వాటికి కాకుండా మంచి మార్గం లో వెళ్లే వారికి ఆర్థికంగా సహకరించాలని పేర్కొన్నారు.ఇటీవల సెంట్రల్ పోలీస్ ఉద్యోగం సాధించిన ఊబిది రాజ్ కుమార్ అనే యువకున్ని సిఐ స్వామి, ఎస్ఐ తాండ్ర వివేక్ ప్రత్యేకంగా అభినందించారు. 8 జట్లు పోటీల్లో పాల్గొంటున్నట్లు మ్యాచ్ రిఫరీ గా వ్యవహారిస్తున్న కిన్నెర వెంకటేష్ పేర్కొన్నారు.ప్రథమ, ద్వితీయ,క్రీడాకారులకు టీ షర్ట్ లు ఇతర బహుమతులతో పాటుగా వివిధ రకాల ఆర్థిక సహకారం అందించిన వారికి,ప్రోత్సాహకులకు టోర్నమెంట్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతూ, అతిధులుగా హాజరైన సిఐ, ఎస్ఐ లకు శాలువాలతో సన్మానం చేసారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై స్పీకర్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సంజయ్

- **ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై మరో మూడు కేసులు నమోదు**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 13:**
కరీంనగర్ జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భం లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తాను ప్రభుత్వ అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతుంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డు రావడంతో పాటు ఆయన తన మీద దాడికి పాల్పడ్డారని ఆరోపించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సోమవారం ఫిర్యాదు చేశారు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డిమాండ్



చేశారు, కాగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో జరిగిన వివాదం పై పూర్తి స్థాయిలో నివేదికను అందజేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కరీంనగర్ జిల్లా అధికారులను ఆదేశించనట్లుగా స్పీకర్ ప్రసాద్ తెలిపారు, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు, కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వివాదం పై మూడుకేసులునమోదయ్యాయి.కాగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పి ఏ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు.అలాగే జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో గందరగోళం చేసిన పాడి కౌశిక్ రెడ్డి పై ఆర్డీఓ ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు కాగా గ్రంధాలయం చైర్మన్ తనను అడ్డుకోవడం జరిగిందని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై మూడు కేసులు నమోదయ్యాయని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు,

# బాజీరావు బాబా చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్







## గ్రామంలోని నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 13:**
వారం రోజులుగా ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పిప్పల్ధరి గ్రామంలో కొనసాగుతున్న బాజీరావు బాబా సప్తః ముగింపు వేడుకల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ముందుగా బాజీరావు బాబా చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాకర్ మయూర్ చంద్ర సుభాష్ ధరంపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ గుడి దొంగల రిమాండ్



**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 13:**
మండల కేంద్రమైన కొల్చారంలో ఎల్లమ్మ గుడిలో దొంగతనానికి పాల్పడి అమ్మవారి ముక్కుపుడక, హుండీని దోచుకెళ్లిన నేరస్తులను పోలీసులు సోమవారం పట్టుకుని రిమాండ్ కు తరలించారు. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ వివరాలు ప్రకారం కొల్చారం లోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఎల్లమ్మ గుడిలో గత శుక్రవారం రాత్రి దొంగలు పడి తలుపులు ధ్వంసం చేసి ఆలయంలోకి వెళ్లి అమ్మవారు ముక్కుపుడకతో సహా ఉండీని దోచుకెళ్లారు. ఆలయనిర్వహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, వేలిముద్రలు, ఇతర ఆధారాలు సేకరించారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు మెదక్ పట్టణానికి చెందిన దూదేకుల అప్సర్ తండ్రి జాంగిర్, గోవిందు గారి ప్రవీణ్ తండ్రి విఠల్ గా పోలీసులు గుర్తించారు. నిందితులు గతంలో కూడా దొంగతనం నేరానికి పాల్పడ్డారని, దీంతో వేలిముద్రల సహాయంతో దొంగలం పట్టుకోవడం సులువైందన్నారు. రెండు రోజులు తిరగకుండానే దొంగలను పట్టుకుని రిమాండ్ కు తరలించారు. నేరస్తుల నుండి అమ్మవారు ముక్కుపుడక, చోరీ చేసిన నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 13:**
విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ తో పాటు డైరీ ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమిగోస్ విద్యా సంస్థల అధినేత మూస్కు రమణ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 13:**
పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమిగోస్ విద్యా సంస్థల అధినేత మూస్కు రమణ రెడ్డి తనకు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నుండి రానున్న పట్టా భద్రుల నియోజవర్గం నుండి ఎమ్మెల్సి గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరిన మూస్కు రమణ రెడ్డి.

# బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయంపులు

- **పెంచిన మొత్తం అందచేసేలా ప్రణాళికలు**

**న్యూఢిల్లీ,జనవరి13( వెలుతురు):**
ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బ్జడెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం రైతులకు పూర్తి ప్రయోజనం లభిస్తుంది. కెవైసి పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా చిన్న రైతులకు ఈ మొత్తం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిధులు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018 డిసెంబర్ 1న ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉంది.

# కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ,స్పీకర్ ఓం బిర్లా
- చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక



**న్యూఢిల్లీ, జనవరి13( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

# మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల ఖర్చు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**ఖమ్మం,జనవరి13( వెలుతురు):**
ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు.. ఆత్మీయ భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు.. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముడు చోట్ల ప్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# జపాన్‌లో మరోమారు భూకంపం

- సునామీ హెచ్చరికలు జారీ

**టోక్యో, జనవరి13( వెలుతురు):**



జపాన్‌లో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9 గంటల సమయంలో దేశ నైరుతి ప్రాంతంలో 6.9 తీవ్రతతో ప్రకంపనలు నమోదైనట్లు దేశ వాతావరణ ఏజెన్సీ తెలిపింది. క్యుషు ద్వీపంలోని మియాజాకి ప్రాంతంలో 37 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే మియాజాకితోపాటు కొచీ ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. నష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. గతేడాది ఆగస్టులోనూ జపాన్‌లో రెండు భారీ భూకంపాలు సంభవించాయి. 6.9, 7.1 తీవ్రతతో ఏర్పడిన రెండు శక్తిమంతమైన భూకంపాలు నైరుతి దీవులైన క్యుషు, షికోకులను కుదిపేశాయి. అనేక ప్రాంతాలకు అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే.. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గతేడాది జనవరి 1న సుజు, వాజిమా పరిసర ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపంలో 300 మందికి పైగా మృతి చెందిన విషయం తెలిసిందే.

# దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం

## - మంత్రి పొన్నం ప్రభాకర్

- నిత్య అన్న దానం కోసం మంత్రి పొన్నం 40 లక్షలు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 10 లక్షల విరాళం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 13:**
వేములవాడ ఆలయ గెస్ట్ హౌజ్ లో ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లు రి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంను సోమవారం నిర్వహించారు , ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ భోగి మకర సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలను రాష్ట్ర ప్రజలకు తెలిపారు,ఆరుద్ర నక్షత్రం సోమవారి పౌర్ణమి మహా పర్వదినాన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు,ఈ సీజన్ లో





కూడా మంచి పుష్కలమైన వర్షాలు పడి, ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో, ప్రజలంతా సుఖ సంతోషాలతో తెలంగాణ సమాజం బాగుండాలని రాజన్న స్వామిని మొక్కుకున్నట్లుగా ఆయన తెలిపారు,రైతులు బాగుంటేనే అందరూ బాగుంటారనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,దక్షిణ కాశీ వేములవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు కార్యక్రమాలనుప్రారంభించారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు నాది ,ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేయడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ముఖ్యమంత్రి కి మా విజ్ఞప్తి మేరకు అన్నదాన సత్రం భవన నిర్మాణానికి 35 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా విడుదల చేశారని మంత్రి తెలిపారు,35 కోట్లతో అన్నదాన సత్రం భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ జరుగుతుందని మంత్రి వెల్లడించారు,అన్నదాన సత్రం నిరంతరం జరగడానికి ట్రస్ట్ లో ఇప్పటికే 20 కోట్లు ఉన్నాయని దానిని వంద కోట్లు చేసే బాధ్యత జిల్లా ప్రజా ప్రతినిధులందరి ఈ ప్రాంత ప్రజలదని మంత్రి ప్రభాకర్ అన్నారు, అలాగే అన్నదాన సత్రం కోసం మా కుటుంబ సభ్యులు ,మా అన్నదమ్ములు కలిసి 40 లక్షలు ఆ స్వామి వారి నిత్యాన్నదాన సత్రం కు విరాళం ఇస్తున్నామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,రాజరాజశ్వర స్వామి భక్తులుగా డోనర్స్ ఉంటే విరాళాలు ఇవ్వాలని కోరుతున్నట్లుగా చెప్పారు,దేవస్థానం పేరు మీద బ్యాంక్ అకౌంట్ లో రశీదులు తీసుకొని విరాళాలు ఇవ్వండి అని మంత్రి ప్రభాకర్ కోరారు,స్థానిక శాసన సభ్యులు, ఈవో నీ కలిసి విరాళాలు ఇవ్వచ్చు అని తెలిపారు,ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదం తో నిత్యాన్నదాన సత్రం విజయవంతం కావాలని మంత్రి కోరారు,మీరు అంత సహకరించండి.వేములవాడ రాజన్న అన్నదాన ట్రస్ట్ కి సంబంధించి విరాళాలు ఏవి ఇచ్చిన సరే. రైతులు బియ్యం ,కూరగాయలు కూడా ఇవ్వచ్చు.అన్ని పార్టీల వాళ్లు ఎవరెవరు ఆర్థికంగా ఉన్న ఆ దేవాలయానికి వెచ్చిస్తే సంతోషమని మంత్రి ప్రభాకర్ అన్నారు,మేము ఇద్దరం కలిసి హైదరాబాద్ లో డోనర్స్ ను కలుస్తామన్నారు,వేములవాడ దర్శనంలో కోడె టికెట్ ,అభిషేకం టికెట్ తీసుకొని దర్శనం చేసుకున్నామని మంత్రి చెప్పారు, తిరుపతి లాగ అందరికీ ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు కానీ టికెట్ తీసుకోండి అని చెప్పారు, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని వీఐపీ ప్రోటోకాల్ దర్శనం చేసుకునే వారు టికెట్ తీసుకోవాలని మంత్రి ప్రభాకర్ అధికారులకు సూచించారు, బ్రేక్ దర్శనం ఆలస్యం లేకుండా త్వరత్వరగా జరుగుతుంది. మహా శివరాత్రి కి సంబంధించి ఇప్పటికే శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆధి శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీశైలం లో ఉన్న మాదిరి మ్యూజికల్ ఫౌంటెన్ వేములవాడ లో లార్డ్ శివ ఉండేలా చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,ధర్మపురి నుండి ఏసీ బస్సు స్టార్ట్ అయిందని మంత్రి తెలిపారు,వేములవాడ నుండి కూడా ఏసీ బస్సు ప్రారంభిస్తామన్నారు, వేములవాడ బస్ స్టాప్ ను అభివృద్ధి చేస్తామనీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా చెప్పారు,అలాగే వేము లవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భోగి, సంక్రాంతి ,కనుమ పండుగ సందర్భంగా మంచి వర్షాలు ,ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నమని శ్రీనివాస్ తెలిపారు,వేములవాడ ఆలయ అభివృద్ధికి కి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని చెప్పారు, దేశ వ్యాప్తంగా ఎంతో చరిత్ర ఉన్నా కోరిన కోర్కెలు తీర్చి పేదల పెన్నిధి దక్షిణ కాశీ గా పేరొందిందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు,77 కోట్లతో ఆలయం అభివృద్ధికి శంఖు స్థాపన చేసుకున్నామన్నారు, మంత్రి పొన్నం ప్రభాకర్ నా కోరిక తిరుమల లో ఉన్న వెంగమాంబ మాదిరిగా ఇక్కడ శాశ్వత అన్నదాన సత్రం ఏర్పాటు చేయాలని ఆది శ్రీనివాస్ కోరారు, మంత్రి పొన్నం పట్టుబట్టి అన్నదాన సత్రం మంజూరు చేయించారు , ఇప్పటికే అన్నదాన సత్రం ట్రస్ట్ లో 20 కోట్లు ఉన్నాయానీ ఆది శ్రీనివాస్ తెలిపారు,అన్నదాన సత్రం భవనం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి 35 కోట్లు మంజూరు చేశారని చెప్పారు, పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి కి ఎ మ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు, 20 కోట్లు ఉన్న అన్నదాన సత్రం ను 100 కోట్లకు పెంచుకుంటం ,దాతల విరాళాలు డిస్ ప్లే బోర్డులో వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు,పొన్నం ప్రభాకర్ కుటుంబం వారి అన్నదమ్ములు 40 లక్షలు అన్నదాన సత్రం కోసం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నమని ఎ మ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు, అలాగే నా తల్లి తండ్రి ,కొడుకు పేరు మీద 10 లక్షలు అన్నదాన సత్రం కి విరాళం ఇస్తున్నట్లుగా చెప్పారు, హైదరాబాద్ నుండి వేములవాడ కి రెండున్నర గంటలు.భక్తులకు విజ్ఞప్తి చేస్తున్న హైదరాబాద్ ప్రజలు ఆలయాన్ని సందర్శించండి . మీరు ఒక్కరోజు ప్లాన్ చేసుకుంటే వేములవాడ ,కొండగట్టు ,ధర్మపురి దేవాలయాలు దర్శనం చేసుకోవచ్చు. టూరిజం గా కూడా అభివృద్ధి చేస్తమని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది.ఆలయ విస్తీర్ణం ,రోడ్ల విస్తీర్ణం , అన్నదాన సత్రం నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ జరుగుతుందన్నారు,ఆలయం లోకి రాగానే ఆహ్లాదకర వాతావరణం ఉండేలా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు,




పాపికొండలు, తూర్పు కనుమలలోని దట్టమైన అడవులతో కూడిన ఒక పర్వత శ్రేణి. ఇవి ఆంధ్రప్రదేశ్ లో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నడుమ ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం నగరానికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోను, పాపికొండల వద్ద గోదావరి చాలా తక్కువ వెడల్పులో రెండు కొండల మధ్య ప్రవహిస్తూ, ఆ వాతావరణానికి మరింత రమణీయతను తెచ్చి పెడుతుంది. రాజమహేంద్రవరం నుండి ఇక్కడికి చేసే లాంచీ ప్రయాణం పర్యటకులకు మరచిపోలేని అనుభవం. పాపికొండల వెనుక భాగానికి పశ్చిమ గోదావరి జిల్లాలో కొయ్యలగూడెం, కన్నాపురం, పోలవరం, శింగన్నపల్లి, వాడపల్లి, ఛీడూరు మీదుగా కొరుటూరుకు ఘాట్ రోడ్డు మార్గం కూడా ఉంది. పాపికొండల విహార యాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలోని పట్టిసం ద్వీపం నుండి మొదవుతుంది. అక్కడినుండి పోలవరం, గొందూరు పోచమ్మ గండి సిరివాక, కొల్లూరు, పేరంటాలపల్లి మీదుగా సాగుతుంది. సీతారామయ్యగారి మనవరాలు, అంజి, గోదావరి, గోపి గోపిక గోదావరి వంటి సినిమాలు పాపికొండల పరిసరాల్లోనే తీశారు. చుట్టూ గోదారమ్మ పరవళ్లు... పచ్చని ప్రకృతి సోయగాలు... కనుచూపు మేర పచ్చటి పర్వత పంక్తులు... గిలిగింతలు పెట్టే చలిగాలులు... కొండల మధ్య మధ్య అందమైన సూర్యో దయం, అంతే అందమైన సూర్యాస్తమయం... రాత్రిళ్లు వెదురు గుడిసెల్లో బస... మధ్యలో క్యాంప్‌ఫైర్... గోదారమ్మ ఒడిలో స్నానం..! ఇవి చాలు పాపికొండల ప్రత్యేకతలు వివరించడానికి! యాంత్రిక జీవనానికి విసిగి వేసారిన జనాలకు చక్కటి ఆహ్లాదాన్ని పంచే పాపికొండల నడుమ పడవ ప్రయాణం అద్భుత జ్ఞాపకాలను మిగుల్చుతోంది. తూర్పుగోదావరి జిల్లా లోని వి.ఆర్.పురం మండలం శ్రీరామగిరి గ్రామం నుంచి సుమారు మూడు గంటల పాటు గోదావరి నదిలో ప్రయాణం, చుట్టూ చూడచక్కని గిరిజన గ్రామాలు, అందమైన ప్రకృతి నడుమ ఉరుకులు, పరుగుల జీవితానికి ఒక్కపూట మన మనస్సుని పరవశింపజేస్తుందంటే ఆ ఆనందం మరువలేనిదని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో. ఎక్కడో మహారాష్ట్రలోని నాసిక్ వద్ద జన్మించి ఎన్నో ఉపనదులను తనలో కలుపుకుని కూనవరం వద్ద గోదావరి, శబరి నదులలో సంగమమై శ్రీరామగిరి గ్రామం నుంచి లాంచీలో ప్రయాణిస్తే పేరంటాలపల్లికి నుంచి పాపికొండలకు చేరుకోవచ్చు ముందుగా భోగరాముడు కొలువై ఉన్న శ్రీరామగిరిని కలుపుకొని రహదారి మార్గంలేని ఎన్నో గిరిజన గ్రామాలను అభయారణ్యాలను కలుపుకొని రెండు జిల్లాల సంగమమైన పాపికొండలలతో మిళితమైన పేరంటాలపల్లి గ్రామంలో బాలానంద స్వామి కొలువుతీరిన శ్రీరామకృష్ణ మునివాటంలో శివుడిని దర్శించి పచ్చని ఎత్తయిన కొండలపై నుంచి జాలువారే జలపాతాలను, గుడివెనుక రాళ్నుంచి పారే నీటి పరవళ్లు, అక్కడి నుండి ఇసుక తిన్నెలను ప్రయాణికులకై భోజన వసతి. పేరంటాలపల్లి విహారయాత్ర, రాష్ట్రంలోని రెండవ భద్రాద్రిగా పేరుపొందిన శ్రీరామగిరి పుణ్యక్షేత్రం వద్ద యాత్రికులకు శ్రీసుందర సీతారాముల వారి దర్శనం కలుగుతుంది. ఎతైన కొండలు గుట్టల మధ్య సుమారు 170 మెట్లు ఎక్కిన తర్వాత కనులు పరవశింపజేసే సుమారు 500 సంవత్సరాల క్రితం మాతంగి మహర్షిచే ప్రతిష్ఠింపబడిన శ్రీ సీతారామలక్ష్మణ, ఆంజనేయ సుందర విగ్రహాలను భక్తులు దర్శిస్తారు. ఆ దేవతామూర్తులను చూడగానే నిజంగా సీతారామ లక్ష్మణ అంజనేయస్వాములను మనం చూస్తున్నట్లు అనుభూతి కలుగుతుంది. ఎత్తయిన కొండలు నుంచి వచ్చే పిల్లగాలులు, మనస్సును పరవశింపచేస్తాయి. పక్కనే ఎత్తెట్కన రెండు పర్వతాలు వాలి, సుగ్రీవుల గుట్టలు భక్తులకు కనువిందు చేస్తాయి. చుట్టూ ఎత్తయిన కొండలు .. చిక్కని అడవులు... మధ్యలో గోదారమ్మ ఒడిలో మెలికలు తిరుగుతూ జల విహారం చేస్తే... 'చూసే కనులకు మనసుంటే ... ఎటు చూసిన అందమే... ' అన్న పాట గుర్తుకొస్తుంది.పాపి కొండల మధ్య నుంచి లాంచిల్లో ప్రయాణం ఓ అద్భుత అనుభూతి. ఉదయం వెళ్తే సాయంత్రానికి రాజమహేంద్రవరం నగరానికి చేరుకోవచ్చు. వాలి, సుగ్రీవుల కొండల నుండి మరో పర్లాంగు దూరంలో చొక్కనపల్లి గోదావరి రేవులో ఝటా యువు పక్షి పడిపోయిన గుర్తులు కనిపిస్తుంటాయి. అక్కడే శ్రీరాముడు ఝటాయువుకు పిండ ప్రదానం చేసాడని పురాణాలు వెల్లడిస్తున్నాయి. శ్రీరామగిరి నుంచి బయలుదేరిన లాంచీ రెండు గంటల పాటు గోదావరి తీరాన ఉన్న అమాయక గిరిజనులైన కొండరెడ్ల ప్రజలను పలకరిస్తుంది. మూడు గంటల పాటు లాంచీ ప్రయాణం అనంతరం రాష్ట్రంలోనే ప్రసిద్ధి పొందిన పాపికొండల సోయగాలు కనపడగానే యాత్రికులు తమను తాము మార్చిపోయి మంత్రముగ్ధులవుతారు. పాపికొండల వద్ద గోదావరి ప్రవాహం చాల ఇరుకుగా ఎంతో లోతుగా ఉంటుంది. శివలింగం అలంకారం, ఆలయం చుట్టూ ఫలవృక్షాలు, పూలమొక్కలు, అమాయక కొండరెడ్ల గిరిజనుల అప్యాయత ఆదరణ నవనాగరిక సమాజానికే తలమానికం. ఇక్కడ శ్రీరాముని వాకిటం అనేక ఆశ్రమం ఉంది. ఇందులోనే శివాలయం కూడా ఉంది. 1800 శతాబ్దంలో రాజమహేంద్రవరం నుంచి ఒక మునీశ్వరుడు లాంచీపై బయలు దేరి భద్రాచలం వస్తూ పేరంటాలపల్లి వద్ద రాత్రి కావడంతో అక్కడ బస చేశారు. ఆయన కలలో భగవంతుడు కనిపించి ఇక్కడ ఆలయాన్ని నిర్మించమని ఆదేశించడంతో అందుకు అనుగుణంగా ఆయన ఇక్కడే నివాసం ఉండి ఆ ఆలయాన్ని నిర్మించినట్లు ఈ ప్రాంతవాసులు చెబుతారు. ఈ ప్రాంత గిరిజనులకు విద్యా బుద్ధులు, వైద్య సౌకర్యం కల్పించిన మునిశ్వేరుడిని వారు ఆరాధ్యదైవంగా భావిస్తారు. ఈ శివాలయంలో కొండలపై నుంచి జలపాతం చుట్టూ పనస, పొక చెక్క వంటి అనేక మొక్కలతో ఆప్రాంతం ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. అక్కడి నుంచి లాం చీలపై మరొక 5 కిలోమీటర్ల దూరం లాంచీపై వెళ్తే పర్యా టకులను పరవశింపజేసే పాపి కొండలు దర్శనమిస్తాయి. భద్రా చలం వద్ద సుమారు రెండు కిలోమీటర్ల వెడల్పు ఉన్న గోదావరి పాపి కొండలు వంపు సొంపులతో చిన్న ఏరులా గోచరిస్తుంది. ఎత్తయిన కొండల మధ్య వంపులు తిరిగి ప్రవహించే గోదావరిని చూపి పర్యాటకులు పరవశించిపోతారు.

పాపి కొండలకు రైల్వే స్టేషన్ లేదు

సమీప రైల్వే స్టేషన్ రాజమండ్రి స్టేషన్, ఇది ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన స్టేషన్లలో ఒకటి. దేశం యొక్క వివిధ ప్రాంతాలలో అనేక రైళ్ళు ఉన్నాయి. ఇది విజయవాడ నుండి 150 కిలోమీటర్లు మరియు విశాఖపట్నం నుండి 220 కిలోమీటర్లు. మీరు ఖమ్మం జిల్లా నుండి ప్రయాణిస్తుంటే, మీరు బస్ లేదా బస్సులను కోట చేరుకోవచ్చు. తూర్పు గోదావరి జిల్లా నుండి రాజమండ్రి కి టాక్సీలో చేరవచ్చు. తూర్పు గోదావరి నుండి పాపి కొండల శ్రేణికి 35 కిలోమీటర్ల రహదారి ఉంది.ఎంతో మందికి ఎన్నో తీపి జ్ఞాపకాలు అందించిన పాపికొండల ప్రయాణం కొంత మందికి మర్చి పోలేని చేదు అనుభవాన్ని కూడా మిగిల్చింది. కొన్ని కారణం వల్ల పాపికొండలు టూర్ ని నిలిపివేశారు. కాని మళ్ళీ త్వరలో ప్రారంభించాలని మన మనసారా కోరుకుంటూ...

# దావూది పాటకు ఎన్టీఆర్‌ను దించేసిన బుడ్డోడు

## ఇంప్రెస్ అయిన తారక్



సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు. చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది. ఇక ఈ వీడియో తారక్ కంటపడటంతో ఇంప్రెస్ అయ్యాడు. బుడ్డోడి డ్యాన్స్ చాలా ముద్దుగా ఉందంటూ రిప్లై ఇచ్చాడు తారక్. ఇప్పుడీ వీడియోతోపాటు తారక్ ఇచ్చిన రిప్లై నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# ఈ క్షణాలు మరిచిపోను

## దుబాయ్‌లో అజిత్‌కుమార్



కోలీవుడ్‌లో మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అజిత్‌కుమార్. ఈ స్టార్ యాక్టర్ సినిమాలతో కోట్లాది మంది అభిమానులకు వినోదాన్ని అందించడమే కాదు తన రేసింగ్ స్కిల్స్‌తో యావత్ భారతదేశ గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. దుబాయ్ 24 సిరీస్‌లో భాగంగా అజిత్ కుమార్ టీం జరిగిన ఎండ్యూరెన్స్ రేసులో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ రేసింగ్‌లో అజిత్ కుమార్ టీం పోర్చే 992 కేటగిరీలో 3వ స్థానంలో నిలువగా.. దుబాయ్ 24 సిరీస్‌లో 23వ ప్లేస్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అజిత్ కుమార్ రెపరెపలాడుతున్న మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకొని గ్యాలరీవైపుకు ఆనందంతో పరుగెత్తుకొచ్చాడు. అందరికీ భారత జెండాను చూపిస్తూ దేశమంతా గర్వించేలా చేశాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కార్ రేసింగ్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచిన అజిత్ కుమార్ టీంకు అభిమానులు, ఫాలోవర్లు, రేసింగ్ లవర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొన్ని రోజులుగా దుబాయ్ కార్ రేసింగ్ కోసం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటుడగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ అజిత్ కుమార్ తన టీంతో కలిసి ఏ మాత్రం తగ్గేదేలా అంటూ సత్తా చూపించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు.

# డాకు మహారాజ్‌కు మొదటి డే వసూల్ ఎంతో తెలుసా..?




నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన డాకు మహారాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కిన ఈ మూవీ జనవరి 12న (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు.

# సెలబ్రేషన్స్‌లో సినీహీరోలు

దేశ వ్యాప్తంగా సంక్రాంతి సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. తెలుగువారి పెద్ద పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సోమవారం భోగి సందర్భంగా భోగి మంటలు వేస్తూ.. సందడి చేస్తున్నారు. సినీ తారలు అభిమానులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. సాయిధరమ్ తేజ్, రామ్ పోతినేని కూడా విషెస్ తెలిపారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోహన్‌బాబు, విష్ణు పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. "ప్రతి రోజు బాగుండాలని భగవంతుడిని కోరుకుంటాం. అందరూ బాగుండాలి. సంక్రాంతి అంటే రైతు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఇలాంటి పండగలను ఆనందంగా జరుపుకోవచ్చు. సినిమా మిత్రులకు వారు తీసిన సినిమా హిట్ అయితేనే నిజమైన పండగ. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరవు కాటకాలు రాకూడదని, రైతు బాగుండాలని కోరుకుంటున్నా. జాగ్రత్తగా పండగ చేసుకోండి" అంటూ అందరికీ సంక్రాంతి విషెస్ చెప్పారు మంచు విష్ణు. వైజాగ్‌లో జరుగుతోన్న సంక్రాంతి వేడుకల్లో సాయికుమార్ కుటుంబసమేతంగా పాల్గొన్నారు. 1975 జనవరిలో తన మొదటి సినిమా విడుదలైందని.. తాను ఇండస్ట్రీకి వచ్చి 50 సంవత్సరాలు అయిందని అందుకే ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకమన్నారు.

# ఆ రోజులను గుర్తు చేసుకున్న అల్లుఅర్జున్

## 'అల వైకుంఠపురములో' సినిమాకు ఐదేళ్లు



అల్లు అర్జున్ హీరోగా నటించిన చిత్రం 'అల వైకుంఠపురములో'. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూపొందిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. అల్లు అరవింద్, రాధాకృష్ణ సంయుక్తంగా నిర్మించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 2020లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా వచ్చి ఐదేళ్లు పూర్తి కావడంతో అల్లు అర్జున్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని పోస్ట్ చేశారు. సినిమా థియేటర్లు ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివిక్రమ్, చినబాబు, అల్లు అరవింద్, తమన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రానికి జీవం పోసిన నటీనటులు, సిబ్బందితో పాటు మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఈ మూవీ సమయంలో దిగిన ఫోటోలను షేర్ చేశారు. ప్రస్తుతం బన్నీ చేసిన పోస్టర్ వైరల్‌గా మారింది.

# ఊర్వశి రౌతేలాతో మళ్లీ స్టెప్పులేసిన బాలయ్య

హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ సీనియర్ నటుడు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. ఆ మూవీ యూనిట్ ఆదివారం రాత్రి సక్సెస్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఓ హొటల్‌లో జరిగిన ఈ పార్టీకి బాలకృష్ణతో పాటు ఆ సినిమా దర్శకుడు, నిర్మాత, హీరోయిన్లు, పలువురు హీరోలు హాజరై సందడి చేశారు. డాకు మహారాజ్ సక్సెస్ పార్టీలో బాలయ్యతో పాటు యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధూ జొన్నలగడ్డ హంగామా చేశారు. సిద్ధూ, విశ్వక్సేన్ చెంపలపై బాలయ్య ముద్దులు పెట్టి.. అందర్నీ హుషారుపరిచారు. ఈ ఇద్దరు హీరోలు కూడా బాలకృష్ణపై తమకున్న అభిమానాన్ని చూపించారు. ఈ ముద్దుల వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నా సక్సెసే మీ సక్సెస్ అని, ఇది ఫిల్మ్ ఇండస్ట్రీ సక్సెస్ అని డాకు మహారాజ్ పేర్కొన్నారు. ఇక ఊర్వశి రౌతేలాతో బాలయ్య మళ్లీ స్టెప్పులేశారు. దబిడి దిబిడి పాటకు డ్యాన్స్ చేస్తూ ఊర్వశితో ఊగిపోయారు బాలయ్య. బాలయ్య స్టెప్పులేస్తూ ఆమె దగ్గరకు రాగానే.. ఊర్వశి అటు నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ వీడియోని ఊర్వశి తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది. దబిడి దిబిడి పాట స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అయిన బాలకృష్ణతో అసభ్యకరమైన స్టెప్పులు వేయించారంటూ శేఖర్ మాస్టర్‌ను నెటిజన్స్ ఏకిపారేశారు. కూతురు వయసున్న ఊర్వశి రౌతేలాతో బాలయ్య అలాంటి స్టెప్పులేయడం అసభ్యకరంగా ఉందని కామెంట్ చేశారు. సక్సెస్ పార్టీలో మరోసారి ఊర్వశితో బాలయ్య అదే స్టెప్పులేయడం కాస్త వైరల్ అయింది.



# మన్మథుడు భామ పేరు.. మార్మోగుతోంది



అన్షు.. ఈ ముంబయి భామ తెలుగులో చేసింది రెండే రెండు సినిమాలు. అందులో రెండో సినిమా పెద్ద డిజాస్టర్. కానీ తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా ఈ పేరును మరిచిపోలేరు. అందుక్కారణం.. తొలి చిత్రం 'మన్మథుడు'తో ఆమె వేసిన ముద్ర అలాంటిది మరి. అందులో ఆమెది ఫుల్ లెంగ్త్ రోల్ కాదు. ఓ ముప్పావు గంట కనిపించే పాత్ర అది. అయినా తన క్యూట్ లుక్స్, యాక్టింగ్‌తో కుర్రకారును కట్టి పడేసింది. ఆమె మీద తీసిన రెండు పాటలూ ఇప్పటికీ తెలుగు ప్రేక్షకుల చెవుల్లో మార్మోగుతుంటాయి. కంళ్లకు ఎంతో ఇంపుగా అనిపిస్తాయి. ఐతే అన్షు రెండో చిత్రం 'రాఘవేంద్ర' డిజాస్టర్ కావడంతో ఆమె టాలీవుడ్ నుంచి కనుమరుగైపోయింది. తమిళంలో ఓ సినిమా చేస్తే అక్కడా సరైన ఫలితం రాకపోవడంతో అన్షు ఇండస్ట్రీకి దూరమైపోయింది. రెండు దశాబ్దాల పాటు అన్షు ఎక్కడా కనిపించలేదు. ఐతే ఈ మధ్య 'మన్మథుడు' రీ రిలీజ్ సందర్భంగా ఆన్ లైన్లో అభిమానులతో ముచ్చటించినపుడు బాగా చిక్కిపోయి గుర్తు పట్టనట్లు కనిపించిన అన్షును చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇప్పుడు సడెన్‌గా ఆమె రీఎంట్రీ ఇస్తుండడం పెద్ద షాక్. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అన్షు కీలక పాత్రే చేస్తోంది. హీరో తండ్రిగా చేస్తున్న రావు రమేష్‌కు జోడీగా ఆమె నటిస్తుండడం విశేషం. హీరోయిన్‌గా చేసిన 20 ఏళ్ల తర్వాత రీఎంట్రీ, పైగా తండ్రి పాత్రకు జోడీ అంటే తల్లి పాత్రలకు మారిపోయిందని అనుకుంటాం కానీ.. అన్షుది అలాంటి పాత్ర కాదు. ఆమె దాదాపు హీరోయిన్ తరహా గ్లామర్ పాత్రే చేస్తోంది. తన పాత్ర చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టీజర్ ఎంటర్టైనింగ్‌గా ఉండడానికి తోడు.. టీజర్ లాంచ్ ఈవెంట్లో దర్శకుడు త్రినాథరావు చేసిన వివాదాస్పద కామెంట్ వల్ల అన్షు పేరు సోషల్ మీడియాలో మార్మోగుతోంది. అందరూ తన గురించి చర్చించుకంటున్నారు. ఈ సినిమా, పాత్ర క్లిక్ అయితే అన్షుకు ఇలాంటి రోల్స్ మరిన్ని రావడం.. టాలీవుడ్లో ఆమె బిజీ అవ్వడం ఖాయం.

# ప్రేమలో పడ్డ జాన్వీ కపూర్, హార్దిక్ పాండ్యా

## మార్ఫింగ్ చేసిన ఫొటోలు వైరల్





జాన్వీ కపూర్‌తో హార్దిక్ పాండ్యా పీకల్లోతు ప్రేమలో ఉన్నాడని.. వాళ్లిద్దరూ ఈ మధ్యే మాల్దీవులకు వెకేషన్‌కు వెళ్లారంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించడంతో చాలా మంది నెటిజన్స్ ఇది నిజమేనని అనుకున్నారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా ఫేక్ అని తేలింది. ఈ ఫొటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవి అని బయటపడింది. దీంతో డేటింగ్ వార్తలు ఒట్టి పుకార్లేనని క్లారిటీ వచ్చేసింది. జాన్వీకి ఇంకా పెళ్లి కాని విషయం తెలిసిందే. ఆమె వరుస సినిమాలు చేస్తూ మరింత బిజీ అవుతోంది. 'దేవర' తర్వాత తెలుగులో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ సరసన క్రేజీ ప్రాజెక్ట్‌లో శ్రీదేవి కూతురు నటిస్తోంది. 'ఆర్సీ 16'గా పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా కూడా వరుస క్రికెట్‌తో బిజీగా ఉన్నాడు. భార్య నటాషా స్టాంకోవిచ్‌తో విడాకులతో ఆ మధ్య బాగా వార్తల్లో నలిగాడు పాండ్యా. ఐపీఎల్-2024 సమయంలో కెప్టెన్సీ కాంట్రవర్సీ, భార్యతో విడాకులు.. ఇలా వివాదాలకు కేరాఫ్‌గా నిలిచాడు. అయితే టీ20 వరల్డ్ కప్ విజయంతో హార్దిక్ వాటన్నింటినీ అధిగమించి అందరి మనసులు గెలుచుకున్నాడు. తిరిగి పాజిటివిటీ వైపు నడుస్తూ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నాడు.

# బాపట్లలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే





**గుంటూరు, జనవరి13( వెలుతురు):**
బాపట్ల జిల్లాలుగా విడిపోయింది. గుంటూరు ఎంపీగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ సెంట్రల్ మినిస్టర్ పదవి తగ్గించుకున్నారు. పల్నాడు ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు. బాపట్ల ఎంపీగా మాజీ ఐపీఎస్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ కూటమి నుంచి విజయం సాధించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు ఎంపీ స్థానాలను తెలుగుదేశం పార్టీనే కైవసం చేసుకుంది.గుంటూరు ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ తన పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరితో కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నారు. ఏదైనా అధికార కార్యక్రమం గనుక గుంటూరులో నగరంలో జరిగితే తప్పకుండా ఎమ్మెల్యేలు, ఎంపీ హాజరవుతున్నారు. ఒకటో రెండో సందర్భంలో తప్ప మిగిలిన సందర్భాల్లో వారి మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసుకుంటూ వెళ్తున్నారు. పల్నాడు జిల్లాలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా నరసరావుపేటలో ఏదైనా కార్యక్రమం జరిగితే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసికట్టుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.గుంటూరుతో పోలిస్తే పల్నాడు జిల్లాలో అంతగా అందరు కలిసి పనిచేస్తున్న పరిస్థితులు కనిపించడం లేదు. కొన్ని సందర్భాల్లో ఎమ్మెల్యేలు మాత్రమే కార్యక్రమాలకు హాజరవుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఎంపీతో ఎలాంటి విభేదాలు లేకపోయినప్పటికీ పల్నాడు జిల్లాలో ఉన్న నేతలంతా కూడా సీనియర్లు అవ్వడంతో వారి కార్యక్రమాలు వాళ్లే నిర్వహించుకుంటున్నారు.బాపట్ల జిల్లాకు సంబంధించి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.. బాపట్ల ఎంపీకృష్ణ ప్రసాద్‌ల మధ్య విభేదాలు ఉన్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తుంది. అయితే దాన్ని ఎమ్మెల్యే ఖండిస్తున్నప్పటికీ ఎంపీ ఆ ప్రచారం గురించి అసలు పట్టించుకోవడం లేదు. అయితే గెలిచిన రోజు నుంచి బాపట్ల పరిధిలోని ఎమ్మెల్యేలకి ఎంపీకి కొంత డిస్టెన్స్ ఉందనేది మాత్రం వాస్తవం అంటున్నారు కూటమినేతలు.. మరీ తీవ్రస్థాయి విభేదాలు లేవు కానీ, ఏదో చిన్న గ్యాప్ ఉందని అందుకే ఆ ఇద్దరు కార్యక్రమాల్లో కలిసికట్టుగా పాల్గొనడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.గుంటూరు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో పెమ్మసాని చంద్రశేఖర్ సెంట్రల్ మినిస్టర్‌గా ఉన్నా నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలందర్నీ కలుపుకుని వెళ్తున్నారు. ఎమ్మెల్యేలు కూడా ఆయనకు అంతే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితేఅలాంటి పరిస్థితి బాపట్ల జిల్లాలో బాపట్ల పార్లమెంటు పరిధిలో లేదంటున్నారు. గతంలో బాపట్ల ఎంపీలుగా గెలిచిన అనేకమంది కేంద్ర స్థాయిలో కూడా చక్రం తిప్పిన వాళ్ళు ఉన్నారు.ప్రస్తుతం ఎంపీ కృష్ణ ప్రసాద్ రాజకీయాలకు కొత్త అయినప్పటికీ విద్యాధికులు కావడం, పోలీసు అధికారిగా రాజకీయాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తి కావడంతో బాపట్ల జిల్లా రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అందరూ భావించారు. అయితే అలాంటి పరిస్థితి కనిపించడం లేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అంటున్నారు. ఎంపీతో ఎమ్మెల్యేలు సమావేశాలు పెట్టుకోవడం.. ఎంపీ చొరవ తీసుకుని కోఆర్డినేషన్ మీటింగులు పెట్టడం కాని జరగకపోతుండటంతో ఎంపీకి ఎమ్మెల్యేలకు మధ్య గ్యాప్ ఉందని గట్టిగా ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన వర్మ, ఎంపీ కృష్ణ ప్రసాద్‌ల మధ్య గ్యాప్‌పై తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే మాత్రం అటువంటిదేమీ లేదని ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖండస్తున్నారు.అయితే ఎవరు ఏ కార్యక్రమంలో కలిసి పాల్గొనక పోవడం, ప్రజా సమస్యలకు సంబంధించి కీలకమైనటువంటి నిర్ణయాలు ఇద్దరు కలిసి తీసుకోకపోవడం వల్లే అలాంటి ప్రచారం జరుగుతుంని స్థానికులు అంటున్నారు. మరి ఆ ఇద్దరు అలాంటి ప్రచారాలకి ఫుల్‌స్టాప్ పెట్టేలా కలిసి కనిపిస్తారోలేదో చూడాలి.

# ఏడు నెలల కాలం... మౌనమేలేనోయి..



**విజయవాడ, జనవరి13( వెలుతురు):**
జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా మారారు. వైసీపీని అధికారం నుంచి దించి కూటమి ప్రభుత్వాన్ని ఏపీలో తేవడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అయితే పదేళ్ల నుంచి ప్రశ్నించడానికే వచ్చానన్న పవన్ కల్యాణ్ కేవలం జగన్ ను మాత్రమే ప్రశ్నిస్తూ పాలనలో లోపం జరిగినా, ప్రభుత్వ వైఫల్యం జరిగినా ఆయన పట్టించుకోవడం లేదు. ప్రశ్నించడం పూర్తిగా మానేసినట్లుందని నెట్టింట విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పవన్ కల్యాణ్ పొగడ్తలకే పరిమితమయ్యారంటున్నారు. ఏడు నెలల కాలంలో కనీసం ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పాపాన పోలేదన్న విమర్శలు ఆయన ఎదుర్కొంటున్నారు. పవన్ కల్యాణ్ అంటే సినీ హీరో గా అందరికీ అభిమానం ఉంటుంది ఆయన రాజకీయ రంగంలోనూ అలాగే వెలుగొందుతారని అభిమానులు నమ్మకం పెట్టుకున్నారు. అలాగే సొంత సామాజికవర్గమైన కాపులు కూడా ఎన్నికలకు ముందు పవన్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాయిస్ మాత్రం పూర్తిగా మ్యూట్ అయిపోయింది. ఏ ఘటన జరిగినా కనీసం ముందుగా స్పందించే పవన్ తన ప్రభుత్వంలో జరిగిన ఘటనలపై మాత్రం పెదవి విప్పకపోవడాన్ని విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పార్టీ పదవుల విషయం సంగతి పూర్తిగా పక్కన పెట్టేశారని జనసేన నేతలే అంటున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా తమకు అన్యాయం జరిగిందని నేతలు భావిస్తున్నారుఇదే సమయంలో తిరుపతి తొక్కిసలాట జరిగి గంటలు గడుస్తున్నా పవన్ కల్యాణ్ స్పందించకపోవడంపై నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. నీ ప్రశ్నలేమయ్యాయ్యా? అంటూ నిలదీస్తున్నారు. గేమ్ ఛేంజర్ ఈవెంట్ కు వచ్చి రోడ్డు ప్రమాదంలో అభిమానులు చనిపోతే గత వైసీపీ ప్రభుత్వం రోడ్లు వేయకపోవడమే కారణమని, అందుకే ప్రమాదం జరిగిందని అన్న పవన్ కల్యాణ్ తిరుపతి ఘటనపై ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలకు జనసేనాని వద్ద సమాధానం లేదు. ఆయన మౌనంగా ఉండటానికి కారణాలేంటని కూడా విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ లో పుష్ప సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అందరినీ తప్పుపట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడరని అడుగుతున్నారు. ఇక నిన్న విశాఖలో జరిగిన బహిరంగ సభలోనూ ప్రధాని మోదీని, ముఖ్యమంత్రి చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తడానికే పవన్ కల్యాణ్ ఎక్కువ సమయం గడిపారని, అదే సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఊసు కూడా ఎత్తలేదంటూ కార్మిక సంఘాలు అంటున్నాయి. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అప్పటి వైసీపీ ప్రభుత్వమే ప్రయివేటీకరణకు కారణమని పదే పదే విమర్శలు చేయడమే కాకుండా విశాఖకు వెళ్లి కార్మికుల ఆందోళనకు మద్దతిచ్చిన పవన్ కల్యాణ్ కు ప్రధానిని సభలో ఆ విషయం అడగకుండా ఎందుకు ఉన్నారని కార్మిక సంఘాలు నిలదీస్తున్నాయి. అందుకే అధికారం అనేది ఎవరి చేతుల్లో ఉన్నా చేతులు, నోళ్లు మూతబడిపోతాయని అనుకోవడానికి పవన్ కల్యాణ్ ఉదాహరణ అని కామెంట్స్ వినపడుతున్నాయి.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

**న్యూఢిల్లీ, జనవరి13( వెలుతురు):**
భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపో తోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చ గొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఓకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది.ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది.టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్నా ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది.నది పెద్ద యూటర్న్ తీసుకొని ఆరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ




దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది.యార్లాంగ్ జాంబ్పో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది.రక్షణ పరంగాను భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్దుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు.బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ డ్యామ్ నిర్మాణంలో భారీ ఇంజనీరింగ్ ఇబ్బందులను ఎదుర్కునే అవకాశం కనిపిస్తుంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది.ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా? ఈ ప్రాజెక్టు గురించి ఇప్పటివరకు భారత్‌కి చైనా ఎలాంటి సమాచారం అందించలేదు.ఇక, చైనా అభివృద్ధి పేరుతో చేపట్టిన మొత్తం 60 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల్లో ఇది కూడా ఒకటి. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సియాంగ్ నదిగా పేర్కొనే బ్రహ్మపుత్రా నదిని సజీవంగా ఉంచాలనే డిమాండ్ అరుణాచల్ ప్రభుత్వం ఎప్పటి నుండో చేస్తోంది.చైనా ఈ నది ప్రవాహాన్ని మళ్లిస్తే, సియాంగ్ సైజు తగ్గిపోతుందనీ.. పెద్ద మొత్తంలో విడుదలయ్యే వరద నీటికి సియాంగ్ లోయ తీవ్రంగా ప్రభావితం కానుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇక, అస్సాం, బంగ్లాదేశ్ కూడా వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంద గనుక.. ఈ ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తాయి. అందుకే, అధిక నీటి విడుదలను అడ్డుకోడానికి భారత్ పెద్ద పెద్ద నిర్మాణాలు కూడా చేయాల్సిన అవసరం వస్తోంది, అలాగే, ఎగువ ప్రాంతంలో ఉన్న చైనా, డ్యామ్ నిర్మాణంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోంది కాబట్టి?. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దూకుడు అడ్డుకట్ట వేయడానికి భారత్ కూడా సాంకేతిక, వనరుల విషయంలో తన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

# మంచు వాకిట్లో మనుగడ



**న్యూఢిల్లీ, జనవరి13( వెలుతురు):**
కూలి చేసుకుంటేనే పూట గడిచే కుటుంబాలు మన చుట్టూ ఎన్నో.. కడుపునిండా ఇంత తిండి తినాలని ఎండ, వానా, చలిని సైతం పట్టించుకోకుండా ఎందరో తమ దైనందిన కార్యక్రమాల్లో నిమగమైపోతుంటారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు అన్న లింగ భేదం లేకుండా రాత్రింబవళ్లు కష్టపడుతుంటారు. అలా దట్టమైన మంచులో ప్రాణాలను పణంగా బెట్టి కూరగాయలు అమ్ముకుంటున్న ఈ తల్లులు ఎందరో అమ్మలకు ప్రతినిధులు. కాశ్మీర్.. దాల్ సరస్సు సమీపంలో కనిపిస్తుందీ దృశ్యం. భద్రతా కారణాల దృష్ట్యా చలిని తట్టుకునే వెసులుబాటు ఏర్పాటుచేసుకోలేని పరిస్థితి వారిది. సరస్సు నిండుగా నీరు ప్రవహించే కాలంలో వాళ్ల ప్రయాణం అంత కష్టం కాదు. అయితే గడ్డకట్టిన ఈ మంచులో వారి కష్టం అంతా ఇంతా కాదు. బండిపై కూరగాయలు వేసుకుని దాల్ సరస్సుపై ఈడ్చుకుంటూ రావాలి. ఓపిక లేకపోతే కూలి ఇచ్చి నెట్టుకురావాలి. ఖర్చు పరంగా ఇదో అదనపు భారం. అయినా బతుకు బండి నడవాలని గంటలు గంటలు మంచులో నిలబడి మరీ కూరగాయలు అమ్ముకుంటున్నారు. వారి కష్టం వారి మాటల్లోనే తెలుసుకుందాం.
రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై 70 ఏళ్ల ఖాతిజా భట్ గంపల నిండా కూరగాయలు పెట్టుకుని కూర్చొంది. ఈ వయసులో ఇంటి నుండి బయటికి రావడమే కష్టం. అటువంటిది ఖాతిజా ఒక్కత్తే బండిపై కూరగాయలను తీసుకొచ్చి అమ్ముకుంటోంది. రోజు మొత్తం అమ్మిన డబ్బులతోనే కుటుంబాన్ని నడపాలి. భర్త, ఇద్దరు మనవళ్ళ పోషణ ఆమే చూసుకోవాలి. అందుకే ఈ భారాన్ని మోస్తోంది. మామూలు రోజుల్లో దాల్ సరస్సుపై తేలియాడే పడవల్లో (షికారా) కూరగాయలు అమ్ముకునేది. 'నా కూతురు, తన రెండో బిడ్డ ప్రసవం అప్పుడు కోమాలోకి వెళ్లిపోయింది. మూడు రోజుల తరువాత చనిపోయింది. అల్లుడు రెండో పెళ్లి చేసుకున్నాడు. బిడ్డలిద్దరినీ నా దగ్గర వదిలేశాడు. నా భర్త అనారోగ్యంతో మంచాన ఉన్నాడు. నాకు వేరే గత్యంతరం లేదు. అందుకే ఈ చలిలో వ్యాపారానికి వస్తున్నాను' అని చెబుతున్న ఈ బామ్మ ఎందరో అమ్మలను మన కళ్లముందుంచుతుంది.65 ఏళ్ల ఫాతిమాకి 15 రోజుల నుండి ఒకటే జ్వరం. దగ్గు, తలనొప్పి. లేచి నిలబడలేని స్థితిలోనే కూరగాయలు తీసుకుని ఇక్కడకి వచ్చింది. 'రోజంతా అమ్మిన డబ్బులతోనే మా జీవితాలు గడుస్తాయి. ఈ పరిస్థితుల్లో అనారోగ్యంతో ఇంట్లోనే ఉండిపోతే పస్తులు పడుకోవాలి. అందుకే కష్టమైనా వచ్చాను' అని చెబుతోన్న ఫాతిమా 30 ఏళ్లుగా ఇక్కడే కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది.
శ్రీనగర్‌లో ప్రతి ఏడాదిలా ఈ ఏడాది లేదు. ఈ శీతాకాలం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. సాధారణంగా కాశ్మీర్ వాసులు, దాల్ సరస్సు గడ్డ కట్టే ఈ చలికాలం తీవ్రతను మూడు దఫాలుగా వర్గీకరిస్తారు. పర్షియన్ భాషలో 'చిల్లై కలాన్' (ఎక్కువ మంచు) అని పిలిచే కాలం డిసెంబరు 21 నుండి జనవరి 31 వరకు ఉంటుంది. ఆ కాలంలో చలి తీవ్రత ఎక్కువ. సరస్సు గడ్డ కట్టిపోతుంది. ఆ తరువాత 'చిల్లై ఖర్ద్' (కొంచెం చలి) జనవరి 31 నుండి ఫిబ్రవరి 19 వరకు లెక్కిస్తారు. ఇక మూడోది 'చిల్లై బచా' (పిల్ల చలి) ఫిబ్రవరి 20 నుండి మార్చి 2 వరకు పరిగణిస్తారు. ఈ మొత్తం కాలంలో 'చిల్లై కలాన్'లో అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉంటారు. అయితే ఈ ఏడాది ఈ కాలం ముందే వచ్చింది. సుమారు 30 ఏళ్ల తరువాత అత్యంత చలి తీవ్రత గల డిసెంబరును శ్రీనగర్ వాసులు ఎదుర్కొన్నారు. దాదాపు 133 సంవత్సరాల క్రితం నాటి అత్యల్ప స్థాయి ఉష్ణోగ్రతలను చూశారు. దీంతో శ్రీనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రజలను హెచ్చరించింది. చలి తీవ్రత వల్ల ప్రజలెవరూ బయటకి రావొద్దని ఆదేశించింది. చలి, గాలి కాలుష్యం ఎక్కువై హార్ట్‌ఎటాక్‌లు వచ్చే ప్రమాదం ఉందని కూడా చెప్పింది. అయినా ఈ అమ్మల బతుకుపోరాటం ఆగలేదు. తెల్లవారుజామునే, చుట్టూ కమ్ముకున్న దట్టమైన మంచులోనే తట్టాబుట్టా సర్దుకుని బయలుదేరుతున్నారు. వారి ప్రయాణం, ఎదురైన ఇబ్బందుల గురించి వారు ఏం చెబుతున్నారో చూద్దాం.
'సరస్సులో నీళ్లు ఉన్నప్పుడు షికారా అని పిలుచుకునే పడవల గుండా ప్రయాణించేవాళ్లం. ఇప్పుడు ఆ వెసులుబాటు లేదు. దీంతో సరస్సు చుట్టూ ఉన్న రహదారి గుండా ట్రాలీల మీద ప్రయాణిస్తున్నాం. కూరగాయలు, చేపలు అమ్ముకునేందుకు 8 గంటల సమయం ఉంటాం. ఒక్కోసారి అమ్మకాలు లేనప్పుడు 13 గంటలైనా అలాగే ఉండిపోతాం' అని చెబుతోంది ఖాతిజా. 'అక్టోబరులో జరిగిన మారథాన్‌కి భారతదేశంతో సహా 12 దేశాల నుంచి ఇక్కడికి 17 వందల మంది క్రీడాకారులు వచ్చారు. అప్పుడు మా వ్యాపారులకు అంతరాయం ఏర్పడింది. 15 రోజుల పాటు మమ్మల్ని ఈ దరిదాపుల్లోకి రానివ్వలేదు. గతంలో దాల్ సరస్సును ఆనుకొనే వ్యాపారాలు చేసుకునేవాళ్లం. కానీ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు ప్రారంభమయ్యాక మమ్మల్ని ఇక్కడి నుంచి తరిమేశారు. రోడ్డుకి అవతల పక్కన



ఉండి అమ్ముకుంటున్నాం' అని ఫాతిమా చెబుతోంది.
మహిళలు, పెద్దవయసు వారు చలిలో వ్యాపారాలు చేసుకుంటుంటే అక్కడ ఎక్కడా కనీస వసతులు లేవు. తాగు నీరు లేదు. విశ్రాంత గదులు, మరుగుదొడ్లు లేవు. అయినా వీరు అక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నారు. రోడ్డంతా మంచు కప్పేయడంతో కూరగాయల అధిక బరువుతో ప్రయాణాలు చేస్తున్న వీరిలో చాలామంది ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. అయినా ఫుట్‌పాత్‌లపై చేపలు, కూరగాయలు అమ్ముకునేందుకు ప్రతి రోజూ ఇక్కడికి తరలివస్తున్నారు. మంచు వాకిట్లో మనుగడ సాగిస్తున్నారు.

## ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

**అమరావతి,జనవరి13( వెలుతురు):**
ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేహౌండ్స్ విభాగంలో అస్సాల్ట్ కమాండర్లుగా ఉన్న ఈ బ్యాచ్ కు చెందిన అధికారులందరికీ ఏఎస్పీలుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవజ్యోతి మిశ్రాను చింతపల్లి ఏఎస్పీగా, నంద్యాల ఏఎస్పీగా మందా జావళి అల్ఫోన్‌ను నియమించారు. రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే, కాకినాడ ఏఎస్పీగా దేవరాజ్ మనీష్,




తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేశారు. అలాగే కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవరాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com